# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 19 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 166 | పేజీలు 08 | వెల : 6/-


## భారీ ఉగ్రకుట్ర భగ్నం చేసిన ఎన్ఐఎ


- ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న 8మంది ఏజెంట్ల అరెస్ట్
- దేశవ్యాప్తంగా పలుచోట్ల దాడులు చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ,డిసెంబర్18 :** జాతీయ దర్యాప్తు సంస్థ భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేసింది. ఈ వ్యవహారంలో ఇస్లామిక్ స్టేట్ తో సంబంధం ఉన్న మొత్తం ఎనిమిది మంది ఏజెంట్లను అరెస్టు చేసింది. గత వారం ఎన్ఐఏ మహారాష్ట్రలోని 40 చోట్ల దాడులు చేసి, 15 మంది అనుమానితులను అరెస్టు చేసింది. ఎన్ఐఏ అధికారులు మహారాష్ట్ర, ఢిల్లీ, ఝా ర్ఖండ్, కర్ణాటక రాష్ట్రాల్లోని 19 ప్రదేశాల్లో దాడులు చేపట్టారు. వీరంతా ఐసిస్ బళ్లారి మాడ్యుల్ కు చెందినట్లు ఎన్ఐఏ గుర్తించింది. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాల నిల్వలు, మారణాయుధాలు, నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం

# ఓకే కుటుంబంలో ఆరుగురి దారుణహత్య




- వారం రోజులుగా హత్యలు చేసిన దుర్మార్గుడు
- స్నేహితుడి కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడు





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

నిజామాబాద్ జిల్లాలో ఓ కుటుంబంలో ఒక్కొక్కరుగా ఆరుగురు హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. స్నేహితుడని నమ్మితే ఏకంగా ఆ ఫ్రెండ్ కుటుంబాన్నే అంతం చేశాడు. పైగా పగ, ప్రతీకారం లాంటివి కూడా లేవు. కానీ వారం రోజులపాటు స్నేహితుడి కుటుంబాన్ని ఓ నర హంతకుడు పొట్టన పెట్టుకున్నాడని తెలిసి జిల్లా వాసులతో పాటు తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. వరుస డెడ్ బాడీలు దొరకడంతో పోలీసులకు సైతం ఏం జరుగుతుందో మొదట అర్థం కాలేదు. స్నేహితుడు కుటుంబాన్ని ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడని, అది కూడా ఆస్తి కోసం ఈ దారుణానికి పాల్పడ్డాడని తెలిసి పోలీసులే షాకయ్యారు. నిందితుడు మొదటగా తన స్నేహితుడ్ని హత్య చేశాడు. ఆపై ఆయన భార్యను కడతేర్చి.. కొంచెం గ్యాప్ లో వారి పిల్లల్ని హత్య చేశాడు. స్నేహితుడి ఇద్దరు చెల్లెళ్లను సైతం దారుణంగా చంపి శవాలను తనకు వీలున్న చోట పడేస్తూ వెళ్లిపోయాడు. మొదట మూడు హత్యలను ప్రధాన నిందితుడు ఒక్కడే చేయగా, చివరగా చంపిన ముగ్గుర్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. డిసెంబర్ 9 నుంచి వారం రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగుర్ని హత్య చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ వరుస హత్యలతో డిచ్‌పల్లి మండలం మాట్లూరులో విషాదఛాయలు కనిపిస్తున్నాయి. నిజమాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం మాక్లూర్ కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి కుటుంబం మొత్తం హత్యకు గురైంది. మాక్లూర్ కు చెందిన ప్రసాద్ కుటుంబం ఆ గ్రామాన్ని వదిలేసి మాచారెడ్డికి వెళ్ళిపోయి అక్కడ స్థిరపడింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ప్రసాద్ కు మాక్లూర్ లో ఓ ఇల్లు ఉంది. ప్రసాద్ స్నేహితుడు ప్రశాంత్ ఆ ఇంటిపైన కన్నేశాడు. లోన్ ఇప్పిస్తానని చెప్పి అతని పేర రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. లోన్ రాకపోవడంతో ఇల్లును తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ప్రశాంత్ పై ప్రసాద్ ఒత్తిడి చేశాడు. ఎలాగైనా ఆ ఇంటిని తన సొంతం చేసుకోవాలనుకున్న ప్రశాంత్.. మొత్తం ఆరుగుర్ని హత్య చేశాడు. మొదట ప్రసాద్ ను అతడి ఫ్రెండ్ ప్రశాంత్ హత్య చేశాడు. డిచ్‌పల్లి వద్ద హైవే

మిగతా 8లో..

# 28 నుంచి గ్రామసభలు

**రేషన్ కార్డులు, పింఛన్లు, ఇండ్ల లబ్దిదారుల ఎంపిక**

**తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలి**

**కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు**

**పార్టీ విజయానికి కృషి చేసిన, కార్యకర్తలు, నాయకులు, అగ్రనేతలకు ధన్యవాదాలు : టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తీర్మానం**

**అసెంబ్లీ సమావేశాలు, లోక్‌సభ ఎన్నికలపై చర్చ**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి గ్రామసభలు నిర్వహించనున్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్ల కోసం లబ్ది దారులను ఆయా సభల ద్వారానే ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన నిర్వహించిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కమిటీ కన్వీనర్ షబ్బీర్ అలీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు సంపూర్ణ మద్దతు పలికిన ప్రజలకు కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు, ప్రచారంలో పాల్గొన్న ఏఐసీసీ అగ్రనాయకులకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనీ, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మానిక్ రావు ఠాక్రే సూచించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ వివరాలను వెల్లడించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలని కోరుతూ పీఏసీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాకు రుణపడి ఉంటామన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై సమావేశం చర్చించిందనీ, వాటి వివరాలను సీఎం అసెంబ్లీలో వెల్లడిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగపూర్‌లో ఈ నెల 28న జరిగే వేడుకకు రాష్ట్రం నుంచి 50 వేల మంది తరలి వెళతారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి వివరించగా, సాగునీటి అవకతవకలపై ఉత్తమ్ వివరించారని చెప్పారు. ప్రాజెక్టులపై వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం ఖర్చు చేసినా ఎకరానికి కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. విద్యుత్తు, ఆర్థికరంగం, సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు వివరించనున్నట్టు తెలిపారు. పార్లమెంటు స్థానాలకు మంత్రులను ఇంఛార్జీలుగా నియమించినట్టు చెప్పారు. నామినేటెడ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని సీఎం చెప్పారన్నారు. రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్నామనీ, మిగతా నాలుగు గ్యారంటీలను త్వరలోనే అమలు చేయనున్నట్టు వెల్లడించారు.

### రేవంత్ కీలక వ్యాఖ్యలు

రాబోయే నెల రోజుల్లో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పీఏసీలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా జరగాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట సంక్షేమ పథకాలను బీ.ఫామ్ అందుకున్న నాయకుని ద్వారానే వారికి చేరవేయాలనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సీట్ల సంగతి అధిష్టానం చూసుకుంటుందని స్పష్టతనిచ్చారు.

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

- బేగంపేటలో ఘనంగా స్వాగతించిన గవర్నర్, సిఎం



**హైదరాబాద్,డిసెంబర్18 :** శీతకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సోమవారం సాయంత్రం హైదరాబాదకి వచ్చారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీజీపీ రవి గుప్తా సాదర స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ముర్మ వెళ్ళారు. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## మళ్లీ కరోనా కేసులు..

### రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారత్ లో మళ్లీ కరోనా కేసులు వెలుగుచూస్తున్నాయి. తాజాగా జేఎన్1 కరోనా సబ్ వేరియంట్ వ్యాపిస్తున్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. కరోనా కేసులు పెరుగుతుండడంతో రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. కరోనా లక్షణాలు ఉంటే ఆర్టీ పీసీఆర్ టెస్టులు చేయాలని పేర్కొంది. టెస్టుల్లో పాజిటివ్ వస్తే ఆ శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్ కు పంపాలని స్పష్టం చేసింది. అన్ని జిల్లాల్లోనూ పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది. భారత్ లో ప్రస్తుతం ఎక్స్ బీబీ వేరియంట్ తో పాటు జేఎన్1 సబ్ వేరియంట్ వ్యాపిస్తున్నట్టు వెల్లడైంది. గత 24 గంటల వ్యవధిలో దేశంలో 335 పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఐదుగురు మరణించడంతో కేంద్రం అప్రమత్తమైంది.

# తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

- తెలంగాణలో చలిగాలుల తీవ్రత
- ఉత్తర తెలంగాణలో పెరుగుతన్న చలి



**హైదరాబాద్,డిసెంబర్ 18 :** తెలుగు రాష్ట్రాలను చలి వణికిస్తోంది. కనిష్ట స్థాయిలి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మరో నాలుగు రోజుల పాటు ఇలాంటి వాతావరణమే ఉ ంటుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. తెలంగాణలో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. చలిగాలులు తీవ్రత పెరిగింది. ఆకాశం మేఘావృతమై మెల్లగా పొగమంచు ఆవరించింది. ఉత్తర తెలంగాణలో చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. తూర్పు, ఆగ్నేయం వైపు నుంచి తెలంగాణ వైపు గాలులు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాత్రివేళల్లోనే కాకుండా పగటి ఉష్ణోగ్రతలూ పడిపోతున్నాయని, రానున్న మూడు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగనున్నదని హెచ్చరించింది.గిరిజన ప్రాంతాలు చలికి అల్లాడిపోతున్నాయి. ఆదిలాబాద్, వరంగల్ కరీంనగర్ జిల్లాలను మంచు మేఘాలు కమ్మేస్తున్నాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు అయింది. అక్కడ 11 డిగ్రీల సెల్సియస్ నమోదు అయింది. ఆదివారం మాత్రం ఆదిలాబాద్ జిల్లా అతి తక్కువ ఉష్ణోగ్రత 13.1 డిగ్రీలు నమోదు అయింది. గరిష్ఠ ఉష్ణోగ్రత ఖమ్మం జిల్లాలో 30 డిగ్రీలుగా రిజిస్టర్ అయింది. మిగతా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... మూడు నాలుగు ప్రాంతాల్లో 15 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు రిజిస్టర్ అయ్యాయి. గరిష్ఠ ఉష్ణోగ్రత కూడా ఒక్క ఖమ్మం మినహా అన్ని ప్రాంతాల్లో

మిగతా 8లో..

TIMES OF VARTHA (19-12-23)fF_times of varha main (13-2).qxd 12/19/2023 3:26 AM Page 2



## వాసెక్టమీ చేయించు కొన్న వారికి రూ 1100/లు ప్రోత్సాకం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి మాలతి**



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ప్రభుత్వ ఆదేశాలననుసరించి జిల్లాలో ఈ నెలలో వాసెక్టమీ (కోత కుట్టు లేని )కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి మాలతి తెలిపారు. వాసెక్టమీ శాస్త్ర చికిత్సలు పక్షోత్సవాల సందర్భంగా ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో వైద్యధికారుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ లో పురుషులు భాగస్వామ్యన్ని ప్రోత్సాహస్తూ వేసెక్టమీ ఆపరేషన్ లు చేయించాలని, జిల్లా ఆసుపత్రి కీ పంపించాలని ఆమె చెప్పారు ప్రోత్సహించిన వారికి రూ 200/లు మరియు వేసెక్టమీ చేయించు కొన్న వారికి రూ 1100/లు ప్రోత్సాకంగా ఇస్తారని చెప్పారు. మన సిబ్బంది తో వేసెక్టమీ (కోత కుట్టు లేని )ఆపరేషన్ ల గురించి అవగాహనా కల్పించి, వారిని మోటివేషన్ చేయాలని కోరారు. అలాగే జిల్లా ఆసుపత్రి నందు ఏ రోజు చేస్తారో ప్రజలకు వివరించాలని చెప్పారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి సైదులు మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, డెంగీ శాంపిల్ ను ఎక్కువగా చేయాలని, నివారణ కార్యక్రమాలను పగడబందిగా చేసి డెంగీ కేసులు పెరగకుండా చూడాలని చెప్పారుఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డి ఎస్ ఓ వేణు, హరికృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన ఖమ్మం జిల్లా లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి మండల అధ్యక్షుల తో పాటు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేశారన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు మరింత కృషి చేయాలని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని రాయల నాగేశ్వరరావు అన్నారు.

## శాలువాలు...బొకేలతో శీనన్నకు శుభాకాంక్షలు

**- ఉమ్మడి జిల్లా నుంచి తరలొచ్చిన ప్రజానీకం**

**- శాలువాలు...బొకేలతో పొగులెటికి శుభాకాంక్షలు**

**- జనసందోహంతో కిక్కిరిసిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం**




టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరంలోని ఆయన గుమ్మంలో తొలిసారిగా అడుగుపెట్టిన మంత్రి పొంగులేటికి ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఘన స్వాగతం పలికింది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాకు విచ్చేసిన శీనన్నకు శాలువాలు, బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు.పూల మొక్కలను ప్రేమతో అందించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.ఉన్నత స్థాయి వర్గానికి చెందిన వారు మొదలు సామాన్య ప్రజా నీకం వరకు ప్రతి ఒక్కరూ శీనన్నను కలిశారు. ప్రతీ ఒక్కరినీ ఆప్యా యంగా పలకరిస్తూ వారు చేసిన చిరు సత్కారాలను స్వీకరించారు. ఉమ్మడి జిల్లా ప్రజల ఆదరా భిమానాలే తనకు ఉన్నత పదవి వరించేలా చేసిందని పొంగులేటి అన్నారు. ఉదయం 06.30గంటల నుంచి మొదలైన తాకిడి మధ్యాహ్నాం మూడు గంటల వరకు కూడా కొన సాగింది.మంత్రి పొంగులేటిని కలిసేందుకు వచ్చిన వాహనాలు క్యాంపు కార్యాలయం బయట బారులు తీరాయి.

## ఎస్బిఐ బ్యాంక్ సిబ్బందితో ఖాతాదారుల వాగ్వాదం

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



ఖాతాలో డబ్బులు డిపాజిట్ చేయడానికి వస్తే, గంటల తరబడి నిలిచాబెట్టి ఇబ్బందులు గురి చేస్తారా అంటూ ఖాతా దారు బ్యాంక్ సిబ్బందితో వాగ్వాదానికి దిగిన సంఘటన సోమవారం బిక్కనూర్ ఎస్బిఐ బ్యాంకులో చోటు చేసుకుంది. వివరాల్లో కి వెళితే మండల కేంద్రానికి చెందిన మ్యాతరి జానకి తన ఖాతాలో డబ్బులు డిపాజిట్ చేయడానికి సదర్ బ్యాంకు కి వెళ్ళింది. అక్కడ సిబ్బంది దగ్గరికి వెళ్లి కొంత డబ్బును తన ఖాతాలో వేసుకోవాలని సదరు బ్యాంక్ సిబ్బందిని కోరింది. బ్యాంకు సిబ్బంది ఏవేవో కారణాలు చెబుతూ అరగంట పాటు కూర్చోబెట్టుకున్నారు. ఆ తర్వాత మళ్లీ సిబ్బంది వద్దకు వెళ్లి డబ్బులు జమ చేసుకోవాలని పాన్ కార్డ్ .ఆధార్ కార్డ్ తీసుకొని వస్తే జమ జమ చేసుకుంటామని అప్పటివరకు జమ చేసుకోలేమని తేల్చి చెప్పారు. దీంతో ఆగ్రహించిన ఖాతాదారు జానకితో పాటు బ్యాంకులోని ఖాతాదారులు ప్రతిసారి ఈ బ్యాంకు లోనే ఇదే సమస్యను లేవనెత్తుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఊరుకోకుండా తెలుగు భాష రాణి సిబ్బందిని అపాయింట్ చేయడం వలన వారికి మన భాష, వారి భాష మనకు అర్థం కాక అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని మండిపడ్డారు. ఖాతాదారులు ముక్కుమూడిగా లొల్లి పెట్టడంతో లక్షా 90 వేల రూపాయలు ఖాతాదారు అకౌంట్ లో జమ చేసుకున్నారు. ఈ మేరకు ఎస్బిఐ సిబ్బంది పై బ్యాంకు ఉన్నతా అధికారులకు ఫిర్యాదు చేయాలని కొంతమంది ఖాతాదారులు నిర్ణయించుకున్నారు.

# అర్జీదారుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



అర్జీదారుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో "గ్రీవెన్స్ డే"లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి తగు చర్యలకై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం కొమ్ముగూడెంకు చెందిన ఎట్టి వీరన్న తాను కొమ్ముగూడెం ఎం.పి.పి స్కూల్‌లో మనఊరు%--%మనబడి క్రింద పనులు పూర్తి చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎం.ఓ.ఎంబి కో%--%ఆర్డినేటర్‌ను ఆదేశించారు. ఖమ్మం నగరం 29వ డివిజన్‌కు చెందిన నివాసులు తమ ప్రాంతంలో ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద గోళ్ళపాడు చానల్ కాలువ నిర్మించిన ప్రదేశం వద్ద మ్యాన్‌హెూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటిపై కవర్లు వేయించి గుంతలు పూడ్పించగలరని సమర్పించిన దరఖాస్తును, 34వ డివిజన్‌కు బాపూజీ పార్కు సమీపంలో గల వి.దేవెందర్ తాము నివాస సమీపంలో బొమ్మల తయారీలో వాడుతున్న రంగులు, రసాయనాలు, వెల్డింగ్‌ల వల్లన గాలి కాలుష్యంతో శ్వాసకోశ వ్యాధులకు గురికావడం జరుగుతుందని, అట్టి బొమ్మల తయారీని నిలుపుదల చేయించగలరని సమర్పించిన దరఖాస్తులను తగు చర్య నిమిత్తం నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంకు చెందిన డి.రమాదేవి తన భర్త దొంతగాని కృష్ణయ్య కరోనాతో అక్టోబరు,2021లో చనిపోయినారని, ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయం ఇప్పించగలరని సమర్పించిన తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సూచించారు. ముదిగొండ మండలం మాధాపురం గ్రామంకు చెందిన పడిశాల విజయ తాను 2019 సంవత్సరంలో ట్యాక్సీ కారుకొనుగోలు చేయడం జరిగిందని, తనకు పరిశ్రమల శాఖ నుండి రాయితీ మంజూరు కావడం జరిగినదని, కాని ఇంతవరకు తన ఖాతాలో జమకాలేదని అట్టి రాయితీసొమ్మును ఇప్పించగలరసి సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంకు చెందిన జి.నాగేశ్వరరావు తనకు 2020%--%21 సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లోన్ మంజూరు కావడం జరిగినదని, కాని ఇంతవరకు తన ఖాతాలో నిధులు జమచేయబడలేదని అట్టి రుణం నిధులు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డ్కెరెక్టర్‌ను ఆదేశించారు. సింగరేణి మండలం నానునగర్ తండాకు చెందిన పి.జ్యోతి తనకు ఆర్.ఓ.ఎఫ్ఆర్ పట్టా సర్వే అయినదని, పాస్ బుక్ కూడా రావడం జరిగినదని, కాని లిస్టులో తన పేరు లేదని ఎంపిడి.ఓ తనకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఇవ్వడం లేదని తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ నిమిత్తం జిల్లా గిరిజనాభివృద్ధి అధికారికి సూచించారు. మధిర పట్టణం రామాలయం రోడ్డుకు చెందిన మప్పవరపు రామగోపాలరావు తాను సెప్టెంబరు 2, 2023 తేదీన నోడ్యూ సర్టిఫికేట్ తీసుకొని ఎస్‌బిఐ బ్యాంకు పంట ఋణం కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగినదని, తనకు టూవీలర్ లోన్ డిఫాల్ట్ చూపుతున్నదని పంట ఋణం ఇవ్వమని దరఖాస్తు తిరస్కరించారని, తాను టూవీలర్ లోను 2015లోనే క్లియర్ చేయడం జరిగినదని అయినప్పటికి ఆకారణంగా పంటఋణాన్ని తిరస్కరించారని విచరణ చేసి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును లీడ్‌బ్యాంక్ డిస్ట్రిక్ మేనేజర్‌కు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని సన్మానించిన హెచ్ వన్ యూనియన్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

హెచ్ వన్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ మరియు గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వారి క్యాంప్ కార్యాలయం నందు కలిసి శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు వి కృష్ణారావు , సందీప్ గారు ధనలక్ష్మి గారు సురేశ్ గారు, జానక, శివ, ప్రదీప్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం , మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్ చార్జ్‌గా పొంగులేటి



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్ చార్జ్ గా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రులకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలు పొంగులేటికి అప్పగించారు.

# భారతరత్న జూనియర్ కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**పర్మిషన్ ఒక చోట తరగతులు ఇంకో చోట,**

**స్వీప్టింగ్ పర్మిషన్ అసలే లేదు**

**ఇష్టాను సారంగా అధికా పీజులు వాసులు**

**ఈ కళాశాలల్లో ఫైర్ సెప్టీ,ప్లే గ్రౌండ్,సైన్స్**

**ల్యాబ్స్,కంప్యూటర్లు అసలే లేవు**

**( టి ఎన్ ఎస్ వి ) జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ డిమాండ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ : పట్టణంలో ఉన్న భారతరత్న జూనియర్ కళాశాల యాజమాన్యం ఇష్టానూ సారంగా అధిక పీజులు వాసులు చేస్తున్నారని ( టి ఎన్ వి ఎస్ ) తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణం ఉన్న భారతరత్న జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి అయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తమ తమ టీ.సీ.లు మేమేల కోసం వస్తే ఈ కళాశాలలో చెలించవాల్సిన పీజులను పూర్తి స్థాయిలో చెలించినప్పటికి ఆయా సర్టిపికెట్స్ ఇవ్వాలంటే 3 వేల నుంచి 5 వేల రూపాయల వరకు చెలించవాల్సిందేనని ఈ కళాశాల యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా నోడల్ అధికారి విద్యార్థులకు టీ.సీ.లు కానీ మేమేల విషయంలో అందించేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశాలు జరిచేసినప్పటికీ ఈ కళాశాల యాజమాన్యలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ కళాశాలల్లో అర్హులైన లేక్చరర్లతో విద్యాబోధన చేపడుతలేరని,ఫైర్ సెప్టీ,ప్లే గ్రౌండ్,కంప్యూటర్లు,సైన్స్ ల్యాబ్స్, సరైన సదుపాయాలు లేవని ఆయన అన్నారు.పర్మిషన్ ఒక చోట ఉంటే తరగతులు ఇంకో చోట చెపుతున్నారని, స్వీప్టింగ్ పర్మిషన్ అసలు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల దెగ్గర నుంచి ఇష్టం వచ్చినట్లు విచ్చాలవిడిగా అధికాపిజులు వాసులు చెస్తూన్నారని ఈ కళాశాలలో అర్హులైన లెక్చరర్లు లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ భారతరత్న జూనియర్ కళాశాల యాజమాన్యంపై పై జిల్లా నోడల్ అధికారి జిల్లా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేసి ఈ కళాశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. లేని ఎడల తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉ దృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విద్య, వైద్యం, ఉపాధి, రవాణా పైన దృష్టి పెడతా

**ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంత్రావు.**

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

జుక్కల్ నియోజకవర్గంలో మొట్టమొదటగా విద్య, వైద్యం, మరియు రవాణా, ఉపాధి అవకాశాలపై దృష్టి పెడతానని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో మాట్లాడుతూ, జుక్కల్ నియోజకవర్గంలో విద్యా మరియు వైద్యానికి గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు చాలా అష్ట కష్టాలు పడ్డారని, దాని నివారణ చేయడానికి మొట్టమొదటిగా వైద్యం మరియు విద్యపై దృష్టి సారించానని ఆయన అన్నారు. ఆసుపత్రులలో సిబ్బంది ఉండే విధంగా ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నీడలా కాపాడుకుంటానని, మీరు చేసిన కష్టం ఎన్నటికీ మరువనని మీ రుణం తీర్చుకోలేనని ఆయన అన్నారు. సమస్యలు ఏదీ ఉన్న తమతో నేరుగా వచ్చి చెప్పాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ, అందరిని కలుపుకుపోయి పనులు చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలలో రెండు హామీలు ఇప్పటికే పూర్తి చేసామని రైతుబంధు పథకం కూడా తొందర్లోనే చేపడతామని ఆయన అన్నారు. మిగతా మూడు పథకాలు 100 రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జైరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచే విధంగా మనమందరం ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు సురేష్ శెట్టి కార్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప, జడ్పిటిసి కమల్ కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగనాథ్, పిసిసి డెలిగేట్ విట్టల రెడ్డి, సోపాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, గ్రామ సర్పంచ్ రేఖా రాజు, వివిధ గ్రామ మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
19-12-2023



# 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

## రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని అన్నారు. ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, రోడ్లు భవనాలు, డబల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలుపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజిఎస్ క్రింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ క్రింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీ తో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా, ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ కు సంబంధించి, భూసేకరణకు, రైతులతో మాట్లాడతానని, పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహాశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్ లు పునః పరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు ఇట్టి విషయాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలో విధులకు హాజరు అవుతున్నది, పనిచేయు స్థలంలో ఉంటున్నది నివేదిక ఇవ్వాలన్నారు. 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కల్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాలసిస్ రోగులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నది తెలపాలని, వైద్య విషయంలో పాలేరు ను ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఇబ్బందులు, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పాలసీలపై ఇన్ పుట్ ఇవ్వాలని, సమిష్టి గా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని, ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, రెవిన్యూ, భూ, అనేక సెక్టార్లలో సంస్కరణలు తెస్తామని, అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా అధికారులు, డివిజన్, పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ పౌల్ట్రీ స్టేషన్ లో పెరటి కోళ్ల పెంపకం పైన అవగాహనా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు వ్యవసాయమే ముఖ్య జీవనదారంగా కొనసాగిస్తున్నారు. కావున వారికీ అదనపు జీవనోపాధి కోసం పెరటి కోళ్ల పెంపకం పైన అవగాహనా కల్పించి జీవనోపాదిని పెంపొందించడానికి రిలయన్స్ ఫౌండేషన్ తరుపున రైతులకి శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా కోళ్ల పెంపకం పైన ఉపయోగం, సమయానికి వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో వచ్చే వైరస్ నివారణకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నుండి రైతులు అలాగే రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఫెసిలిటేటర్లు రాజు, సతీష్ లు పాల్గొన్నారు

## బిక్కనూర్ బస్టాండులో అధ్వానంగా మరుగుదొడ్లు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ మరుగుదొడ్లు అద్వానంగా మారాయి. కొన్నేళ్లుగా వాటిని ఉపయోగించకపోవడంతో నిరుప యోగంగా పడి ఉన్నాయి. దీంతో మరుగుదొడ్ల పరిసర ప్రాంతం చెత్తాచెదారంతో నిండిపోయింది. పందులు స్వైర విహారం చేయడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రయాణికులు ముక్కు మూసుకుని ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. మరుగుదొడ్లను వినియోగంలోనికి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## వ్యవసాయ బావుల వద్ద ట్రాన్స్ ఫార్మరల ధ్వంసం



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. అందులో ఉన్న కాపర్ వైర్లను దొంగిలించకపోయారు. విషయం తెలుసుకున్న బాధిత రైతులు విద్యుత్ అధికారులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్ ఫార్మర్ దొంగలను అరికట్టాలని ఈ సందర్భంగా కోరారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.



కామారెడ్డి జిల్లా మద్దనూరు మండలంలోని చిన్న ఎకలారా గ్రామానికి చెందిన రాములు(52 )తన పొలంలోని మొక్కజొన్నకు నీరు పెట్టి పెట్టుచుండగా సోమవారం నాడు విద్యుత్ షాకు గురి అక్కడికక్కడే మరణించాడు. భార్య ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఛాయాచిత్రంతో తపాల శాఖ

## కొత్త స్టాంపు విడుదలపై గౌడ నాయకుల హర్షం

### కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు....



టైమ్స్ ఆఫ్ వార్త ఎ బాన్సువాడ:

బహుజన, గౌడ ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్. ఈత చెట్టు, తాటి చెట్టు ల పైన అధిక పన్నులు వసూలు చేస్తున్న రజాకారుల పాలనకు వ్యతిరేకంగా పోరాడి, నల్గొండ జిల్లా లో ఎన్నో కోటలను జయించి పాలించిన మన గౌడ ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ ఛాయా చిత్రాన్ని, కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ధ్వారా కొత్త స్టాంపును రిలీస్ చేయడం మా గర్వానికే నిలువెత్తు నిదర్శనం. నేటి సమాజానికి, వచ్చే భావి తరాలకు గుర్తుండిపోయేలా చేసినటువంటి కేంద్ర ప్రభుత్వానికి, తపాలా శాఖకు మా పేట్ సంగేమ్ గౌడ సంఘం తరపున అభినందిస్తూ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఇంద్ర గౌడ్, డాక్టర్ అంజ గౌడ్, శివ శంకర్ గౌడ్, మహేష్ గౌడ్, సాయికిరణ్ గౌడ్, గణేష్, బిసి విద్యార్థి సంఘం జిల్లా నాయకులు నిఖిల్ గౌడ్ పాల్గొన్నారు.

## శనగ పంటను పరిశీలించిన ఏ.ఓ



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మండలంలోని ధర్మారావు పేట్ శివారులో రైతులు సంజీవరెడ్డి, నజీర్ పాషా శనగ పంటను సోమవారం మండల వ్యవసాయ అధికారీ ప్రజాపతి పరిశీలించారు. శనగలో వచ్చే తెగుళ్లను, పురుగులను పరిశీలించిన ట్లు తెలిపారు. శనగలో వచ్చే ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ( సి.ఓ.సి ) ని పిచికారీ చేయలని, పచ్చపురుగు నివారణకు ఇమామెక్టిన్. బెంజోయేట్ ని పిచికారి చేయాలని సూచించారు. పంట పరిశీలనలో స్వామి, సంజీవరెడ్డి ,నజీర్ పాషా విస్తీరణ అధికారి శీనునాయక్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో వినతుల వెల్లువ




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. వాటిలో ఎక్కువ భూసమస్యలు, ధరణి, ఇతర వ్యక్తిగత సమస్యల తో పాటు, మెదక్ జోన్ ను చార్మినార్ జోన్ లో కలపాలని నిరుద్యోగులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అదికారులు పద్మశ్రీ, శ్రీనివాస్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## టాక్టర్లతో డంపింగ్ లారీలతో జంపింగ్అనే

### టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందించిన అధికారులు.



టైమ్స్ ఆఫ్ వార్త బిచ్కుంద

బిచ్కుంద మండలంలో ఖడ్గం,సెట్లూరు గ్రామ లో మంజీరా పరివాహక ప్రాంతం ప్రవహిస్తుండటం,అక్కడనుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని విషయాన్ని ట్రాక్టర్లతో డంపింగ్, లారీలతో జంపింగ్.అనే వార్తకి స్పందించిన రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది ఈరోజు స్పందించి గోపన్పల్లి, హస్బల్ గ్రామంలో ఉన్న ఇసుక డంపింగ్లని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద రెవెన్యూ సిబ్బంది,బిచ్కుంద పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇప్పటినుండి ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని బిచ్కుంద తసిల్దార్ తెలిపారు.జిల్లా అధికారులు స్పందించడం వలన మండలంలో ఉన్న రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది కదలిక వచ్చిందని మండల ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా అక్రమంగా రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో వృధాగా పడి ఉన్న వాటర్ ట్యాంక్

### పట్టించుకోని గ్రామ పంచాయతీ పాలకవర్గం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో వృధాగా పడి ఉన్న వాటర్ ట్యాంక్ ను పట్టించుకోని గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గం కొద్ది రోజుల నుండి వృధాగానే పడి ఉన్న పట్టించుకున్న నాధుడే కరవయ్యారు . ప్రజల సౌకర్యార్థం మంచి నీరును అందించే మినీ వాటర్ ట్యాంక్ వేల రూపాయలు వెచ్చించి ప్రజలకు సౌకర్యంగా లేని మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించారు. అక్కడ ఎన్నో రోజుల నుండి వృధాగానే పడిఉంటుంది కానీ అధికారులు చూచి చూడనట్లు గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కావున ఈ వాటర్ ట్యాంక్ ను ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడగలరని గ్రామస్తులు తెలిపారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసాల కోర్చి వస్తున్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవో మసూర్ అహ్మద్, డి ఆర్ డి ఓ సాయన్న, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై ప్రత్యేక నిఘా

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




గంజాయితో పాటు డ్రగ్స్ విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ఎవరు విక్రయించిన వాటిని వాడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎక్కడ నైనా వాటిని విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఎంతోమంది యువత డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలుస్తున్నట్లు ఆయన చెప్పారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
19-12-2023


# నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి శాసన సభ నియోజక వర్గాన్ని రాష్ట్రం, దేశంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుటలో అధికారులు నిబద్ధతగా చిత్తశుద్ధితో పనిచేయాలని, తన వంతు పూర్తి సహకారమందిస్తానని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కోరారు. నియోజక వర్గంలో అవినీతి రహిత పారదర్శక పాలన అందించాలన్నదే తన లక్ష్యమన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా, నియోజక వర్గ, మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి మాట్లాడుతూ కలెక్టరేట్ దేవాలయం , అధికారులు దేవుళ్ళ లాంటివారని ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రభుత్వ ఆశయాలకు అగుణంగా పనిచేయాలన్నారు. మనం ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించామని, ఆ కష్టాలను గుర్తెరిగి, నా వల్ల ఎవరు నష్టపోరాదనే భావనతో భవిష్యత్తు తరాల కోసం పనిచేయాలని, గతం తిరగేస్తే ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయన్న ఆత్మ సంతృప్తి కలగాలని హితవు పలికారు. విధి నిర్వహణలో కొన్ని ఒత్తిడులు వచ్చినా నిబంధనల మేరకు పని చేయాలని, ఒకరిపై నిందారోపణలు చేయరాదని, మన వ్యక్తిత్వం మంచిగా ఉండాలన్నారు. పరిపాలన శక్తివంతంగా ఉండాలని, విధి నిర్వహణ మానవతా దృక్పథం, నిజాయితీ కలిగి ఉండాలని సూచించారు. తనకు వ్యవస్థపై గౌరవం ఉందని, జనానికి ఉపయోగపడే సమస్యల గురించి మాత్రమే అధికారులను అడుగుతానని, అధికారులు కూడా అంతే నిజాయితీగా




స్పందిస్తూ వాస్తవాలను తెలపాలని కోరారు. నియోజక వర్గానికి సంబంధించి ఏ విషమైన సానుకూల దృక్పథంతో తనను కలవవచ్చని, లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల ద్వారా అమలు పరుస్తున్న కార్యక్రమాలు, ప్రగతిలో ఉన్న పనులు, వివరాలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో శాఖల వారీగా విడివిడి గా సమీక్షిస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లా అధికారులు మంచి సమర్థులని, తమ శాఖల ద్వారా కేటాయించిన లక్ష్య సాధనలో బాగా కృషి చేస్తున్నారన్నారు. పనుల నిర్వహణలో ప్రజా ప్రతినిధులకు సమాచారమందిస్తూ వారి సలహాలు, సూచనలు స్వీకరించడంతో పాటు పూర్తి సహకారమందిస్తారన్నారు. ఈ సందర్భంగా డిఆర్ డిఓ మెప్మా, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, నీటిపారుదల, విద్యుత్, వైద్యం, విద్య, సంక్షేమ శాఖలు, ఆర్ అండ్ బి, పౌర సరఫరాలు, మున్సిపాలిటీ, అటవీ, లీగల్ మెట్రాలజీ, వ్యవసాయం, పశుసంవర్ధకం, సెరికల్చర్, ఆర్.టి.సి, అగ్నిమాపకం, తదితర శాఖల ద్వారా అమలు పరుస్తున్న



కార్యక్రమాలు, వాటి ప్రగతిని శాసనసభ్యులకు వివరించారు. ఈ ఖరీఫ్ లో 4 కోట్ల 43 లక్షల ధాన్యం సేకరించామన్నారు. 5500 మంది వీధి వ్యాపారులకు మూడు దఫాలుగా 10 వేలు, 20 వేలు, 50 వేళా చొప్పున ఆర్థిక సహాయం అందజేసి దేశంలో అగ్రస్థానంలో నిలిచామని కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి పథకం పట్ల మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తున్నదని, ఆర్.టి.సి. బస్టాండ్ కిటకిట లాడుతున్నాయన్నారు. కామారెడ్డి మునిసిపాలిటీల్లో బహిరంగ ప్రదేశాలు ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చూస్తామన్నారు. కామారెడ్డి పట్టణంలో రెండు రైల్వే వంతెనలు, 10 బ్రిడ్జిల నిర్మాణ ఆవశ్యకేత కలదని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు శాసన సభ్యలను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మా నించారు. అంతకు ముందు శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి దంప తులు సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారిని దర్శించు కున్నారు.ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు,డివిజనల్ స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఉచితంగా భగవద్గీత పుస్తకాలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త ౹– బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గ్రామంలో సామూహిక మండల పూజ పెద్ద ఎత్తున జరిగినది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నుండి గురు స్వాములు పెద్ద ఎత్తున వెళ్లడం జరిగినది. భగవద్గీత గురించి పిన్నూరి మల్లికార్జున్ రావు గురుస్వామి చాలా బ్రహ్మాండమైన ప్రవచనం ఇచ్చి భగవద్గీత పుస్తకాలను ఉచితంగా స్వాములకు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి గురుస్వామి, వేద పండితులు చంద్రశేఖర్ శర్మ గురుస్వామి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు వీరప్ప గురుస్వామి, మొగులయ్య గురుస్వామి తోపాటు తదితర స్వాములు పాల్గొన్నారు.

## కొండమ్మ పోచమ్మ సాగర్ పనులు నిలిపి వేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

భూసాధన కమిటి ఆద్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ కు చెందిన రైతులు సోమవారం హైదరాబాద్ కు పాదయాత్ర ప్రారంభించారు.కాళేశ్వరం కొండ పోచమ్మ సాగర్ కాలువల నిర్మాణం కోసం చేపట్టిన పనులు నిలిపి వేయాలని జల హన్మన్ దేవాలయం నుండి ప్రజా భవన్ వరకు పాదయాత్ర నిర్వహించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని నర్సాపూర్ భూ సాధన రైతులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో విప్లవాత్మకం

**అమరావతి,డిసెంబర్18 :** డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీసీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఏమన్నారంటే... ప్రజలంతా మంచి ఆరోగ్యంగా ఉండాలన్న గొప్ప ఆలోచనతో మన రాష్ట్రంలోని అందరికీ అత్యున్నత స్థాయి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందాలనే తలంపుతో నిరంతరం వినూత్న సంస్కరణలు, వినూత్న మార్పులు తీసుకొస్తున్న సీఎంగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ఆరోగ్యశ్రీ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించబోతున్న సీఎంగారు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతారు, నాడు వైఎస్సార్ గారు ఈ పథకానికి ప్రాణం పోస్తే నేడు మన సీఎంగారు మరింత విస్తరించారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు....



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధన్ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీమంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని గజమాలలతో ఘనంగా సన్మానించారు.పూల మాలలు వేసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినం దనలు తెలిపారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో బాల్కొండ, ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు ఈరవత్రి అనిల్,వినయ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహేర్,డెలిగేట్ గంగాశంకర్, ఎల్లం, పట్టణ అధ్యక్షుడు పాషా, నాయకులు తూము శరత్ రెడ్డి, దాము,మందర్నా రవి, నరేందర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, బుయ్యాన్ సురేష్, నవీన్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్యస్వామి గుడిలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సుబ్రహ్మణ్య షష్టి సందర్భాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అయ్యప్ప ఆలయ అర్చకులు జపాల చంద్రశేఖర్ శర్మ, జపాల పాండురంగ శర్మ, పురుషోత్తం శర్మల మంత్రో చరణాల నడుమ కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. అయ్యప్ప గురుస్వాములు, మాల ధరించిన స్వాముల తో పాటు మాత స్వాములు, భక్తులు, భారీ సంఖ్యలో హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృపకు పాత్రులయ్యారు. తేలుకుంట్ల శ్రీధర్ గురుస్వామి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ గురుస్వామి పిన్నూరి మల్లికార్జునరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, కార్యదర్శి శంకర్ గౌడ్, కోశాధికారి ధనగారి కృష్ణారెడ్డి తో పాటు మతాలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పమర్శించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలం గూపన్ పల్లిలో గల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఏ. రాజన్న సతీమణి తుది శ్వాస విడిచిన సందర్భంగా ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. విషయాన్ని తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి పార్దేవ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రాజన్నను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, మనోధైర్యం కోల్పోవద్దని, మీకు అండగా ఉంటానని ఆయన భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా సమస్యలు పరిష్కరించాలి



### ఏబీవీపీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్టార్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో ఉన్న క్రీడా సమస్యల పరిష్కరించాలని, క్రీడా సామాగ్రిని సమకూర్చి క్రీడాకారులను ప్రోత్సహించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శివ మాట్లాడుతూ.. యూనివర్సిటీలో స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ చాలా దారుణ పరిస్థితిలో ఉందన్నారు. యూనివర్సిటీలో ఉన్న గ్రౌండ్ ను బాగు చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని, స్పోర్ట్స్ కి సంబంధించిన అన్ని సామాగ్రిని, స్పోర్ట్స్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు. యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని, ఓపెన్ జిమ్, హాస్టల్లో జిమ్ సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీలో పీడీ లను, గ్రౌండ్ వర్కర్లను నియమించాలని, ప్రతి ఒక్క గేమ్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలన్నారు. స్పోర్ట్స్ డిపార్టుమెంటుకు బడ్జెట్ కేటాయించి క్రీడాకారులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లన్నీ నెరవేర్చని పక్షంలో, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించని పక్షంలో రానున్న రోజులలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు నాయకులు ప్రమోద్, సాయికుమార్, వినోద్, సంతోష్, మని, ప్రసాద్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థికి కలెక్టర్ ప్రశంసలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలో అద్భుత ప్రతిభను చాటిన నిజామాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థి అమర్ సింగ్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందించారు. హెచ్.ఈ.సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అమర్ సింగ్ ఇటీవల జరిగిన ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ రూరల్ గేమ్స్-2023 (ఆర్.జీ.ఎఫ్.ఎ) క్రీడా పోటీల్లో కబడ్డీ విభాగంలో పాల్గొన్నాడు.అద్భుత ప్రతిభను కనబరుస్తూ జట్టుకు విజయాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించి మొదటి బహుమతిగా బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘురాజ్ నేతృత్వంలో సదరు విద్యార్థి ఐ.డీ.ఓ.సీలో జిల్లా పాలనాధికారిని మర్యాదపూర్వకంగా కలిశాడు.అమర్ సింగ్ను కలెక్టర్ అభి నందిస్తూ భవిష్యత్తులో మరింత ప్రతిభను చాటుతూ ఉన్నత శిఖరాలను అధి రోహించాలని,జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.మెడల్ సాధించిన విద్యార్థికి డీ.ఐ.ఈ.ఓ రఘురాజ్ నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యా పకులు ఎం.ఎస్.వి. ప్రసాద్, శివయ్యా, అమర్ సింగ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణ ప్రయత్నాలు సరికాదు

### మాల మహానాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు గోరకంటి లింగన్న




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మాక్లూర్ మండల దళిత ఎంపిపి మస్త ప్రభాకర్ పై అవిశ్వాస తీర్మానానికి ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రయత్నాలు చేయడం సరికాదని మాల మహా నాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు గొరుకంటి లింగన్న అన్నారు. సోమవారం మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు గొరుకంటి లింగన్న, జిల్లా అధ్యక్షులు సుంకర మోహన్ రావు మాట్లాడుతూ.. మా ప్రభుత్వం వస్తే బీసీని ముఖ్యమంత్రి ని చేస్తానని ప్రగల్బాలు పలికిన బిజెపి పార్టీ తరఫున ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచిన పైడి రాకేష్ రెడ్డి దళిత ఎంపీపీ పై అవిశ్వాసానికి ఉసిగొల్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. దళితులపై ఇలాంటి అరాచకాలకు పాల్పడితే రానున్న ఎంపీ ఎన్నికల్లో దళిత, బిసీ సంఘాల తరఫున బిజెపి ఓటమి కోసం గ్రామ గ్రామాన తిరిగి అవగాహన కల్పించి బీజేపీ ఓటమికి కారణం అవుతామన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచి ఎంపీపీ అయినా మా దళిత నాయకుని పై ఇలా కుట్ర పూరిత పనులు చేయడం మానుకోవాలని పైడి రాకేష్ రెడ్డిని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రదీప్, ఐలాపూర్ మోహన్, మాల మహానాడు జిల్లా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ సీటు కోసం ఆరూరి ఆసక్తి

### ఎంపికి పోటీ చేసేందుకు లోపాయకారి యత్నాలు

### కాంగ్రెస్‌లో మళ్లీ చురుకుగా రాజయ్య

**వరంగల్,డిసెంబర్18 :** రెండు సార్లు వరంగల్ ఎంపీగా నెగ్గిన పసునూరి దయాకర్ ను కాదని, ఈసారి బీఆర్ఎస్ అధిష్టానం కొత్తవాళ్లకు చాన్స్ ఇస్తుందని ప్రచారం జరుగుతోంది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన రమేశ్ లోక్‌సభ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని చూస్తున్నారు. రిజర్వుడు సీటు కావడం ఆయనకు కలిసొచ్చే అంశం. పార్టీ జిల్లా అధ్యక్షునిగా రాజకీయ గురువు కడియం శ్రీహరితోపాటు మిగిలిన పార్టీ నేతలతో అరూరికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఎంపీ ఎన్నికలకు రమేశ్ రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే సిట్టింగ్ ఎంపీగా దయాకర్ మూడోసారి అవకాశం కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ టికెట్ కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతోపాటు గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దొమ్మాటి సాంబయ్య పేర్లు ఇప్పటివరకు ముందు వరుసలో ఉన్నాయి.

TIMES OF VARTHA (19-12-23)fF_times of varha main (13-2).qxd 12/19/2023 3:26 AM Page 5



# ప్రజా వినతులు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించి అట్టి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గూడూరు మండలం దస్రు తండా కు చెందిన గుగులోత్ మోహన్ తనకు భూమికి చెందిన పట్టా పుస్తకములో తన ఫోటో కాకుండా తన భార్య ఫోటోతో పాస్బుక్ జారీ అయి తనకు రైతు బంధు వస్త లేదని ఫోటో మార్చి తనకు రైతు బంధు వచ్చేలా చేయాలని కోరారు.బయ్యారం మండలం కంబాలపల్లి (కొత్తూరు) గ్రామానికి చెందిన చాట్ల ముత్తమ్మ తన పేరుపై పట్టా పాసు పుస్తకము జారీ అయిన తరువాత తనకు గల భూమి అటవీ కి సంబంధించినదని 1బి పహాణీని రైతు



బంధు నిలిపివేశారని మరల సర్వే చేయించి తగు న్యాయం చేయాలని కోరారు నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ వాసులు తమ గ్రామపంచాయతీ రిజర్వేషన్ 2019 సంవత్సరం లో రిజర్వుడుగా సర్పంచ్ ఎన్నిక జరిగినదని కానీ తప్పుగా జరిగిన అట్టి రిజర్వేషన్ ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరిచేసి అంతకు ముందు జరిగిన దానిపై విచారణ జరిపించాలని కోరారు.డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన వై పవన్ కుమార్ నాగ్పూర్ నుండి అమరావతి హ్.163 హై వే లో మా గ్రామంలోని తన సర్వే నెం.481/1/1 లో ఎకరం 20.గుంటల భూమి పోతుందని కానీ నష్టపరిహారం జాబితా లో లేనందున విచారించి అట్టి సర్వే నెంబర్ లోని తన భూమికి నష్టపరిహారం వచ్చేలా జాబితాలో తన పేరు ఉండేలా చూడాలని కోరారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో (50) వచ్చిన దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవిన్స్ లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పా, అదనపు కలెక్టర్ రెవిన్యూ డేవిడ్, జెడ్ప సీఈఓ రమాదేవి, డిఆర్ డీవ సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా,యాదిరెడ్డి, డీఆర్డీఓ చందర్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా.ప్రజావాణి అర్జీలకు ప్రాధా న్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి విన తులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదు దారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ ప్రజావాణి సైట్ లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలికల జట్టుకు బేస్బాల్ ఛాంపియన్షిప్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా బాలికల జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. ఈనెల 16 నుంచి 18 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ టోర్నమెంట్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు దూకుడుగా ఆడుతూ వరుస విజయాలతో విజయం సాధించే దిశగా దూసుకెళ్లింది.ఈ టోర్నీలో ఫైనల్ మ్యాచ్లో కరీంనగర్ జట్టుతో తలపడి అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించారు.అయితే మ్యాచ్ ముగిసిన సమయానికి 10-0 పరుగుల తేడాతో ప్రత్య ర్థులను ఒంటి చేత్తో ఏకపక్షంగా ఓడించి విజయం సాధించారు.దీంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా స్కూల్ గేమ్స్ కార్య దర్శి సంగీతరావు,నాయాబ్ రసూల్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జ ర్వర్ మర్కంటి గంగా మోహన్, మహబూబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జ్యోతి బహు మతులు అందజేశారు.జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా భాగ్య,వినోద్,గంగాధర్లు వ్యవహరించారు. జాతీయస్థాయికి ప్రాతినిధ్యం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారుడు 2024 జనవరి 2 నుంచి 7 వరకు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బిలాస్పూర్ లో జరగనున్న జాతీయ స్థాయి బేస్ బాల్ ధోరణిలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికైన జిల్లా క్రీడాకారుల్లో బాలికల విభాగంలో నక్షత్ర, శరణ్య (సాంఘిక సంక్షేమ పాఠశాల ధర్మారం), గంగోత్రి, జాస్మిన్ (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి),ఎన్. సాహితి, పి. వైష్ణవి (సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్). బాలుర విభాగంలో విష్ణు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టపల్లి) విష్ణువర్ధన్ (సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్),ఎంపికైనారు.

## యూనివర్సిటీలో క్రీడల సమస్యలు పరిష్కరించాలి

### పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో క్రీడల సమస్యలు పరిష్కరించాలని పి.డి.ఎస్.యూ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ నాయకులు ఆకాష్, రవీందర్, అక్షయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తే.యూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో అడ్మిన్ బిల్డింగ్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో క్రీడలు ఆడించకుండా నేషనల్ గేమ్స్ కు యూనివర్సిటీ నుంచి విద్యార్థులను తీసుకుపోవటం లేదని, విద్యార్థులు చెల్లించే ఫీజులో స్పోర్ట్స్ కి కూడా వర్తిస్తుందని, స్పోర్ట్స్ కి ప్రత్యేక నిధులు కేటాయించడం లేదని అన్నారు. స్పోర్ట్స్ కి వెళ్లిన క్రీడాకారులను యూనివర్సిటీ అధికారులు హేళన చేస్తూ మాట్లాడుతున్నారని ఆగ్రామ్ వ్యక్తం చేశారు. గ్రౌండ్ ను క్లిన్ చేయాలని, స్పోర్ట్స్ క్యాలెండర్ ప్రకారం క్రీడాకారులను నేషనల్ గేమ్స్ లో ప్రాతినిధ్యం వహించే దిశగా ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహిత్, యశ్వంత్, రామకృష్ణ, హన్మాండ్లు, సాయి కృష్ణ, మణికంఠ, గంగూలీ, రాము, అశ్విత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యదశ నుండే సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి





### హైస్కూల్ హెడ్మాస్టర్ జోన్స్....

### 25000 రూపాయల విలువగల వస్తువులుపేదలకు వితరణ....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మానవసేవను మించిన సేవ లేదని ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చేసే గుణం కల్గిఉండాలని, బాల్యదశ నుండే ఇతరులకు సహాయం చేసే గుణాని అలవర్చుకోవాలని జాన్కంపేట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జోన్స్ అన్నారు.ఈమేరకు సోమవారం జానకంపేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కలిసి గ్రామంలో 15 నిరుపేద కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చే ప్రయత్నంలో బాగంగా వారికి దుప్పట్లు ,టవల్,మరియు రోజు ఉపయోగపడే వివిధ 15 రకాల వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావిచ్చేసిన సొసైటీ చైర్మన్ నరేందర్,పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థిదశనుండే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా మంచి పరిణామమని చిన్నప్పటినుండి సమాజానికి సహాయం చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు పేదల పట్ల ఆదరణ ఉండే విధంగా ప్రయత్నం చేయడం మంచిది అన్నారు. విద్యార్థులను మార్గదర్శికంగా చేసుకొని ప్రతీ ఒక్కరూ పేదలకు సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ శ్రీ, శ్రీకాంత్, సాదిక్,హనుమంత్ రెడ్డి, నర్సింహ రెడ్డి శిరీష,కృష్ణవేణి, భవాని, ఇందిరా, సునీత, స్రవంతి, వసంత తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు స్వాగతం పలకిన ఎమ్మెల్యే

### దన్పాల్ సూర్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఘనంగా స్వాగతం పలికారు. శీతకాల విడిది సందర్భంగా హైద్రాబాద్ కి విచ్చేసిన రాష్ట్రపతి ధన్పాల్ సూర్యనారాయణ సాధనంగా స్వాగతం పలికారు. అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్య నారాయణతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కామారెడ్డి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి,బీజేపీ శాసనసభ్యులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఘన స్వాగతం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత బోధన్ నియోజక వర్గంకు మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బోధన్ నియోజకవర్గం లోని ఎడపల్లి,రెంజల్,నవీపేట్,సాలూర మండల కాంగ్రెస్ నాయ కులు భారీగా ఘన స్వాగతం పలికారు.నెహ్రూనగర్ వద్ద భారీగజమాలతో సత్కరించారు.అక్కడి నుండి భారీ బైక్ ర్యాలీ తో బయలుదేరి జాన్కంపేట్,ఎమ్మెస్సి ఫారం,ఎడపల్లి తదితర గ్రామాల్లో ప్రజలకు అభివాదం చేశారు.అక్కడి నుండి నేరుగా బోధన్ పట్ట ణానికి ర్యాలీగా వెళ్లారు. బోధన్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి భారీగా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లా డుతూ.బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యే గాతిరిగి తనను గెలి పించినందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్,పలుగ్రామాల సర్పంచులు,నాయకులు బిళ్ళ రామ్మోహన్,రాధాకిషన్ గౌడ్,విజయ్ గౌడ్,నీరడి రవి కుమార్,ఈరంటీ లింగం,శంకర్ నాయుడు,పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గూపన్పల్లి పాఠశాలలో ఉన్నతి కార్యక్రమం భేష్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

విద్యార్థులలో వారి తరగతికి సంబంధించిన అన్ని రకాల సామర్థ్యాలను సాధించడమే లక్ష్యంగా ఉన్నతి కార్యక్రమం రూపొందించడం జరిగిందని, ఉపాధ్యాయులకు బోధనలో ఎంతో సహాయకారిగా ఉన్న ఈ కార్యక్రమం అమలు చేయడం పట్ల ఉన్నతి రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు లక్ష్మీనాథం హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గూపన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఉన్నతికి సంబంధించిన వివిధ బోధనాంశాల రికార్డులను, పాఠ్యాంశాల బోధనను, ప్రగతి రికార్డులను పనితీరును పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఉన్నతికి అనుగుణంగా బోధన నిర్వహిస్తుండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. శకుంతలా దేవి, ఉపాధ్యాయులు జయ సాగర్, కృష్ణారెడ్డి, అంజయ్య, శ్రీరామ్ లక్ష్మణ్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవనాథస్వామికి చెందిన 10 ఎకరాలు మాయం

### భూములను పట్టించుకోవడం లేదంటూ స్థానికుల ఆందోళన

**జగిత్యాల,డిసెంబర్18 :** జగిత్యాల జిల్లాలో దేవుడి భూములను రక్షించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. రాయి కల్లోని శ్రీచెన్నకేశవనాథ ఆలయానికి చెందిన సుమారు 10 ఎకరాలు రికార్డుల్లో కనిపించడం లేదు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఈ భూముల విలువ సుమారు రూ.10 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై కొంతకాలంగా రాయికల్ వాసులు ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈ భూములకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భూముల జాడ కనుక్కోవాలని ప్రజలు కోరుతున్నారు. కాకతీయుల కాలంలో ఆలయ అభివృద్ధికి ధనంతో పాటు 10 ఎకరాల భూమి ఇచ్చినట్లు తెలుస్తోంది. శాసనాల ఆధారంగా దేవాలయానికి ఇచ్చిన 10 ఎకరాలు ఆచూకీ లభించడం లేదు. గతంలో రాయికల్ తహసీల్ ఆఫీస్ను నక్సల్స్ దహనం చేయడంతో వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ కాలిపోయినట్లు తెలుస్తోంది. రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పడడంతో భూముల విలువ పెరిగింది. ఈ మేరకు ఇప్పటి విలువ ప్రకారం ఈ భూములకు రూ.10 కోట్ల పైగానే పలుకుతోంది. సర్వే నంబర్ల జాడ లేదని ఆఫీసర్లు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. భూముల కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడంపై ప్రజలు,స్థానిక బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-12-2023



# డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం

### రాచకొండ సిపి జి. సుధీర్ బాబు హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



మత్తు పదార్థాలు కలిగి ఉన్న అక్రమ రవాణా చేసిన ఇతరులకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని రాచకొండ కమిషనరేట్ సి పి జి.సుధీర్ బాబు హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా నల్ల మందును సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను మల్కాజ్గిరి జోన్ పోలీసులు ఎస్ఓటి పోలీసులు కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని రాచకొండ కమిషనరేట్ క్యాంపు కార్యాలయంలో సిపి జి. సుధీర్ బాబు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించారు. నల్లమందు విక్రయిస్తున్న నిందితుల నుండి రెండు లక్షల 80 వేల 500 రూపాయల నగదుతో పాటు 56 లక్షల రూపాయల విలువైన నల్లమందును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రాజస్థాన్ రాష్ట్రం జ్యోధ్ పూర్ జిల్లా పల్వాడి మండలం చెందిన శశి పాల్ బిష్ణె నగర శివారు ప్రాంతమైన సుచిత్ర వద్ద నివసిస్తున్నాడు. అదే రాష్ట్రానికి చెందిన మదన్ లాల్ బిషనాయి ఏఎస్ రావు నగర్‌లో నివసిస్తున్నాడు. ఏడాది క్రితం ఒక చోట వీరు ఉద్యోగం చేసే దగ్గర వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది.





ఈ క్రమంలో వారు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో జోద్పూర్ నుండి హైదరాబాదుకు నల్లమందును సరఫరా చేయాలని పథకం వేసి నల్ల మందును ఈ నెల 18న హైదరాబాదుకు తమ వాహనంలో తరలిస్తుండగా ఏఎస్ రావు నగర్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న మల్కాజ్గిరి కుషాయిగూడ పోలీసులు వారి వాహనాన్ని ఆపి తనిఖీలు చేపట్టగా నల్లమందు లభించింది. వెంటనే సదరు నిందితులను అరెస్టు చేసి విచారించగా అసలు విషయాన్ని బయట పెట్టారు. గత సంవత్సరం నవంబర్ 29న శశి పాల్ నల్లమందు సరఫరా చేస్తూ నేరేడ్మెట్ పోలీసులకు పట్టు పడడం జరిగిందని సిపి తెలిపారు. ఈ కేసును చేదించిన మల్కాజిగిరి జోన్ పరిధిలోని పోలీసులను రాచకొండ సిపి జి. సుధీర్ బాబు అభినందించారు. ఎస్ఓటి డిసిపి గిరిధర్, అడిషనల్ డీసీపీ సూర్యనారాయణ, పోలీసు అధికారులు వాసు, రాములు, ప్రవీణ్ కుమార్, పరమేశ్వర్, వాసుదేవ్, మల్కాజ్గిరి జోన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం బండారి ప్రకాష్ గౌడ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

### పిజేఆర్ అనుచరుడుగా పేరు తెచ్చుకొని ప్రజల హృదయాలలో నిలిచిపోయాడు : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ప్రకాష్ గౌడ్ ఆరవ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. బండారి ప్రకాష్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం బండారి ప్రకాష్ గౌడు చేసిన కృషిని కొనియాడారు. మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజేఆర్ అనుచరుడుగా ఎంతో పేరు తెచ్చుకొని ప్రజల హృదయాలలో నిలిచిపోయాడని ప్రజల కోసం అహర్నిశలు తపించేవాడని, ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి నాయకులు కొంతమంది మాత్రమే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సీనియర్ నాయకురాలు పుష్పారెడ్డి, నవీన్ గౌడ్, అబ్దుల్ బాకీ, రమేష్ దీపక్ మహేందర్, అనిల్, నజీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

### సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మూసివేత...

## యాజమాన్య వైఖరికి నిరసనగా కార్మికుల దీక్ష

### ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించి. కంపెనీని ఓపెన్ చేసి కార్మికులకు తగిన న్యాయం చేయాలి : దయాకర్, రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ( హైదరాబాద్) లోని ఆసియా ఖండం లోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ ఏరియా (జీడిమెట్ల) లో ఉన్న ఈ కంపెనీ రోజుకు ఒక కోటి వరకు తయారు చేసే బ్లేడు ఉత్పత్తులు ప్రపంచంలోని 139 దేశాలకు ఎగుమతి చేసే ఇంటర్నేషనల్ కంపెనీ లో పనిచేస్తున్న 1000 మంది కార్మికులకు యాజమాన్యం గత 19 నెలల నుండి జీతాలు ఇతర బకాయిలు , మరణించిన , రిటైర్ అయిన , రిజైన్ చేసిన వారికి సెటిల్ మెంట్ చేయకుండా మొత్తం 120 కోట్ల రూపాయలు వరకూ చెల్లించకుండా , కార్మిక చట్టాలను గౌరవించకుండా , ఎలాంటి నోటీసు లేకుండా 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను నిర్దాక్షిణ్యంగా ఎలాంటి నోటీసు లేకుండా అక్రమంగా కంపెనీ మూసివేయటం వలన లోన్స్ కట్టలేక,పిల్లలను చదివించుకోలేక,ఇంటి అద్దెలు కట్టుకోలేక అప్పుల బాధలతో అనారోగ్యాలతో పిల్లల అర్ధాకలని తీర్చలేక మనోవేదనకి గురై 20 మంది కార్మికులు చనిపోయినారు. ఈ వయసులో పూలమ్మిన చోటే కట్టెల అమ్మిన విధముగా పిల్లల కళ్ళల్లో కన్నీళ్లు చూడలేక చిన్న చిన్న ఉద్యోగాలు చేయలేక కూలి పనులు,సెక్యూరిటీ గార్డ్స్ గా,ఫుడ్ డెలివరీ బాయ్స్ గా పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇట్టి విషయమై గతంలో ప్రభుత్వ అధికారులకు నాయకులకు,మంత్రులకు మా గోడును విన్నవించుకున్నా కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది కాబట్టి ఇకనైనా ఈ నూతన ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించి. కంపెనీని ఓపెన్ చేసి. కార్మికులకు తగిన న్యాయం చేయవలసిందిగా పాదాభివందనం చేస్తున్నాం. దీక్షలో కూర్చున్నవారు దయాకర్, బి. యచ్. ఎన్. రాజు, సూపర్ మ్యాక్స్ కార్మికులు....

## అల్లాపూర్ డివిజన్‌లో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన సబిహా గౌసోద్దీన్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తూరు సీతయ్య నగర్ లో కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ నూతనంగా 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో అల్లాపూర్ డివిజన్లోని అన్ని బస్తీ లు కాలనీలలో మౌలిక సదుపాయాలతో కూడుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేసుకోగలుగుతున్నాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్, రొయ్యల శివ, మడపతి యోగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 'కీ డివోర్స్ స్టాటిస్టిక్స్' పేరుతో ఇమేజ్ షేర్ చేసిన సమంత

టాలీవుడ్ అగ్ర నటి సమంత అభిమానుల కోసం కుదిరిన ప్రతిసారీ సమయం కేటాయిస్తుంటారు. సోషల్ మీడియా వేదికగా చాటింగ్ చేస్తుంటారు. ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇస్తుంటారు. అప్పుడప్పుడు నెటిజన్లు ఆకతాయి ప్రశ్నలు వేస్తుంటారు. అలాంటి సమయంలో సహనాన్ని కోల్పోతే ధీటుగా సమాధానం ఇస్తారు సామ్. తాజాగా అలాంటి ఘటనే సామ్‌కు ఎదురైంది.. 'మళ్లీ పెళ్లిపై మీరెందుకు ఆలోచించకూడదు?' అని తాజాగా ఓ నెటిజన్ ప్రశ్నించగా ఆమె స్పందించారు. విడాకులకు సంబంధించిన లెక్కల్ని చూపిస్తూ.. ఈ లెక్కల ప్రకారం అది బ్యాడ్ ఇన్వెస్ట్‌మెంట్ అని పేర్కొని దానికి స్మైలీ ఎమోజీ జోడించారు. 'కీ డివోర్స్ స్టాటిస్టిక్స్' పేరుతో సమంత షేర్ చేసిన ఇమేజ్‌లో.. 2023లో.. మొదటి పెళ్లి విడాకులు 50 శాతం ఉండగా, రెండో, మూడోసారి పెళ్లిళ్ల విడాకులు 67 శాతం, 73 శాతంగా ఉంది. స్త్రీ, పురుషుల విషయంలోనూ ఈ రేటింగ్ ఇలానే ఉండట' అని పేర్కొన్నారు.

## వేలానికి పూర్తి సన్నద్ధమయిన జట్లు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 వేలం ప్రక్రియ నేడుజరుగుతుంది. దుబాయ్‌లోని కోకాకోలా ఎరీనాలో జరిగే ఈ యాక్షన్‌లో మొత్తం 333 మంది ఆటగాళ్లను వేలం వేయనున్నారు. అయితే వీరిలో 77 మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కనుంది. వీరిలో కొందరికి మాత్రమే అవకాశం దక్కుతుంది. మొత్తం పది ఐపీఎల్ జట్లు ఈ వేలానికి పూర్తి సన్నద్ధమయ్యాయి. ఐపీఎల్ మినీ వేలానికి కౌంట్‌డౌన్ మొదలైంది. డిసెంబర్ 19న దుబాయ్‌లోని కోకాకోలా ఎరీనాలో మొత్తం 333 మంది ఆటగాళు పాల్గొననున్నారు. అయితే వీరిలో 77 మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కనుంది. అంటే 10 జట్లలో 77 స్లాట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. తద్వారా 333 మంది ఆటగాళ్లలో కేవలం 77 మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కనుంది. ఈ వేలంలో చెన్నై మొత్తం ఆరుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయగలదు. వీరిలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు, ముగ్గురు భారత ఆటగాళ్లను ఎంపిక చేసుకోవచ్చు. గుజరాత్ టైటాన్స్ మొత్తం 8 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది. ఇందులో 6 మంది భారతీయ, 2 విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో ఖాళీగా ఉన్న స్లాట్ల సంఖ్య 12. ఈ స్థానాల్లో 8 మంది భార, 4 విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో 6 ఖాళీలు ఉన్నాయి. ఈ స్లాట్లలో ముగ్గురు భారతీయులు, ముగ్గురు విదేశీ ఆటగాళు కొనుగోలు చేయవచ్చు. ముంబై ఇండియన్స్ జట్టు మొత్తం 8 స్లాట్‌లను కలిగి ఉంది. ఇందులో నలుగురు విదేశీ, నలుగురు భారతీయ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో మొత్తం 6 ఖాళీలు ఉన్నాయి. ఈ స్థానాల్లో నలుగురు భారత ఆటగాళ్లు, ఇద్దరు విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. రాజస్థాన్ జట్టులో ఖాళీగా ఉన్న స్లాట్‌ల సంఖ్య 8. ఇందులో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు, ఐదుగురు భారత ఆటగాళ్లను అనుమతించవచ్చు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి 9 స్లాట్‌లు ఉన్నాయి. వీటిలో 4గురు విదేశీ మరియు 5గురు భారతీయ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. పంజాబ్ జట్టులో మొత్తం 8 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ స్లాట్లలో ఇద్దరు విదేశీ, 6గురు భారతీయ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఈసారి మొత్తం 6 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ ఆరు స్లాట్‌లలో 3గురు విదేశీ, ముగ్గురు భారత ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు.

## జెఎన్‌టియూ యూనివర్సిటీ చెస్ బాలికల జట్టు ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ ఎన్ . ఎస్ .దిలీప్ పర్యవేక్షణ లో క్రీడాకారులు ఎంపిక జరిగింది. గత కొంత కాలం గా ఫిజికల్ డైరెక్టర్ డా.నల్లగొండ అశోక్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. మంచి ప్రావీణ్యం గల క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది.డాక్టర్ అంబేద్కర్ యూనివర్సిటీ లో డిసెంబర్ 26 నుండి 29 వరకు జరిగే చెస్ సౌత్ జోన్ పోటీలకు క్రీడాకారులు ను ఎంపిక చేశారు.క్రీడాకారులు ల ఎంపిక ప్రక్రియ చెస్ లో అపర అనుభవం గల చెస్ కోచ్ సుబ్బారాజు ముఖ్యం అతిధి హాజరై పర్యవెక్షించారు. సుబ్బరాజు మాట్లాడుతూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ క్రీడాకారులకు అవసరం ఉన్న అన్ని సదుపాయాలు అందిస్తున్న అన్ని క్రీడలను ప్రోత్సహించడం అభినందనియం అన్నారు. ఫిజికల్ డైరెక్ట్ డాక్టర్ నల్లగొండ అశోక్ అంకిత భావం తో పని చేసే వారు అని యూనివర్సిటీ నుండి పలు క్రీడాకారులు పలు రాష్ట్ర స్థాయి జోనల్ స్థాయి పోటీలో పాల్గొనే లా ఉత్తమ శిక్షణ ఇస్తూ ఉన్నారు. వారికి డాక్టర్ దిలీప్ అన్ని విధాలుగా సహాయ సహకారులు ఇవ్వడం సంతోషకరం క్రీడాకారులు ఇక్కడ ఉన్న సౌకర్యాలు ఉపయోగించు కొని ఉత్తమ క్రీడాకారులు గా యూనివర్సిటీకి అవార్డు తేవాలి అన్నారు.

## ఘనంగా వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియ జేసిన బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావుని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నర్సింగ్ రావు ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు, వడ్డేపల్లి రంగారావు, గోపాల్‌రావు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు..



## రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

రక్తదానం మరొకరి జీవితానికి వెలుగులు నింపుతుందని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నార్కట్ పల్లి సభ్యులు,అర్ టీ ఐ రక్షక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి శాలివాహన పిలుపునిచ్చారు. తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఉప్పల్ లోని ఓ ప్రవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతున్న పద్మ అనే పేషంట్ కి ఆపరేషన్ నిమ్మిత్తం అత్యవసరంగా రక్తం అవసరమవ్వడంతో మిత్రుని ద్వారా వివరాలు తెలుసుకుని తక్షణమే స్పందించి నాగోల్ లోని ఎస్ఎల్ ఎం ఎస్ బ్లడ్ బ్యాంక్ లో సంప్రదించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారు . ఈ సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకురాలని, ఆపదలో ఉన్న వారికీ మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం వారికీ కొండత అండగా ఉంటూ తమ ప్రాణాలను కాపాడుకోవడాని సహకరిస్తుందన్నారు. అత్యవసర చికిత్సలు, ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందన్నారు. రక్తదాతలు ముందుకు వస్తే ఎంతో మంది ప్రాణాలను కాపాడినవారమవుతామని తెలిపారు.

## రావు రమేశ .. మారుతి నగర్ సుబ్రమణ్యం



తెలుగులో వైవిధ్యమైన నటులు ప్రస్తుతం ఎవరైనా వున్నారు అంటే అది ఒక్క రావు రమేష్ మాత్రమే అని చెప్పొచ్చు. కామెడీ, సీరియస్, భావోద్వేగాలు ఎటువంటివైనా తనకి తానే సాటి అనిపించుకున్న రావు రమేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేదు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతుడైన నటుడు. తండ్రికి తగ్గ తనయుడిగా, తనదైన శైలిలో డైలాగ్ లు చెపుతూ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అందుకనే రావు రమేష్ ఎంపిక చేసుకునే పాత్రలు చూస్తే అవన్నీ ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా అన్నీ వెరైటీగా ఉంటాయి. ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే అతను నటించే సినిమా ఫలితం ఎలా వున్నా రావు రమేష్ పాత్రలు ఎప్పుడూ ఫెయిల్ అవలేదు, అవి ఎప్పుడూ హిట్ అవుతూ వచ్చాయి. అటువంటి నటుడు ఇప్పుడు ఓ సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. టైటిల్ పాత్రలో 'మారుతి నగర్ సుబ్రమణ్యం అనే సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుందని తెలిసింది. ఇందులో అతను ప్రధాన పాత్రలో కనపడతారని, సినిమా నేపధ్యం అంతా అతని పాత్ర చుట్టూ తిరుగుతూ ఉంటుందని తెలిసింది. అతనికి జోడీగా ఇంద్రజ ఒక కీలక పాత్రలో నటిస్తోంది. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్షణ్ కార్య ఈ చిత్రానికి దర్శకుడు. సినిమా అంతా వినోదాత్మకంగా వుండే ఈ సినిమా మొత్తం చిత్రీకరణ పూర్తి అయిందని చిత్ర నిర్వాహకులు ఒక ప్రకటనలో చెప్పారు. 'రావు రమేష్ గారిని ఇప్పటి వరకు చాలా సినిమాలో వివిధ పాత్రలో చూసిన ప్రేక్షకులకి, ఈ సినిమాలో ఒక వినోదాత్మకమైన పాత్రలో ప్రేక్షకులు మెచ్చే విధంగా కనిపిస్తారు. అన్ని సినిమాల్లో అతని డైలాగులు ఎలా పాపులర్ అయ్యాయో, ఈ సినిమాలో కూడా అతని డైలాగ్స్ బాగా పాపులర్ అవుతాయని అనుకుంటున్నాను. ఇక చిత్రీకరణ పరంగా ఆయన మాకు ఎంతో సహాయం చేశారు. బిజీగా ఉన్నప్పటికీ, మా సినిమాకి ఎక్కువ డేట్స్ కేటాయించి సినిమా పూర్తి కావడానికి ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాపై, అతను చేస్తున్న పాత్ర మీద ఆయనకు అంత నమ్మకం, ప్రేమ ఉన్నాయి. ఈ సినిమా పూర్తి వినోదాన్ని పండిస్తుంది, ప్రేక్షకులు చాలా బాగా ఎంజాయ్ చేస్తారని దర్శకుడు లక్ష్మణ్ కార్య చెప్పారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-12-2023


## డ్రోన్ సహాయంతో పంటకు మందు పిచికారి





**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**

ఆధునిక పద్ధతిలో వ్యవసాయం రోజు, రోజుకు వ్యవసాయంలో ఆధునికత కొత్త పుంతులు తొక్కుతుంది. ఇప్పటికే ఆధునిక యంత్రాలు రావడంతో వ్యవసాయంలో పలు మార్పులు చోటు చేసుకోగా తాజా డ్రోన్ యంత్రాల రాకతో రైతులకు తక్కువ ఖర్చుతో పాటు, సమయంలో ఆదావుతుంది. మండల కేంద్రానికి చెందిన రైతు కన్నెబోయిన వెంకన్న సోమవారం తాను సాగు చేసిన రెండు ఎకరాల కంది పంటకు డ్రోన్ యంత్రం సహాయంతో పురుగుల మందును పిచికారి చేయించాడు. డ్రోన్ యంత్రంతో కేవలం 10 నిమిషాల సమయంలో ఎకరం కంది చేనుకు పురుగుల మందు పిచాకారి పూర్తయ్యింది. రెండు ఎకరాల కంది చేను కేవలం 20 నిమిషాల్లో పూర్తయ్యింది. ఈ డ్రోన్ యంత్రానికి ఎకరాకు రూ.500 ఛార్జీ చేస్తున్నారు. రెండు ఎకరాల కంది పంటకు పురుగుల మందును పీచుకరి చేస్తే రూ.1000 ఖర్చ అయినట్లు రైతు వెంకన్న తెలిపారు. అదే కూలీలతో కంది పంటకు మందును పిచుకరి చేయిస్తే ఎకరాకు రూ.1000 వరకుఖర్చవుతుందని, డ్రోన్ యంత్రం సహాయంతో ఖర్చు తగ్గడంతో పాటు సమయంలో ఆదావుతుందని రైతు పేర్కొన్నాడు. అలాగే ఈ డ్రోన్ యంత్రం గంటకు సుమారు 6 ఎకరాల వరకు మందును పిచికారు చేస్తుందని నిర్వాహకుడు తెలిపాడు.

## ముఖ్యమంత్రి, కలెక్టర్ల సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలి


### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**



గురువారం జరిగబోయే ముఖ్యమంత్రి, కలెక్టర్ల సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నివేదికల సిద్ధంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుబంధు, కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ, క్రొత్త రేషన్ కార్డులకు అర్హుల అంచనాలు, పెన్షన్ల సంబంధ వివరాలు, గృహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి సంబంధ వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 9న ప్రారంభించిన మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల వల్ల ఎంత మంది లబ్ధి పొందింది, వివరాలు జాతచేయాలన్నారు. గుర్తించిన బల్క్ భూ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఫార్వార్డ్ చేసిన దరఖాస్తుల స్థితిని సమీక్షించాలని అన్నారు. ప్రతి వారం శాఖ పరిధిలో పెండింగ్ గ్రీవెన్స్ ల సమీక్ష చేయాలని, దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హార్దిక్ పాండ్యా పరిపూర్ణమైన కెప్టెన్ కాదు



ఐపీఎల్ 2024కు ముందు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ అభిమానులకు వరుస షాక్స్ ఇస్తోంది. ముందుగా గుజరాత్ టైటాన్స్ సారథిగా ఉన్న హార్దిక్ పాండ్యాను ట్రేడింగ్ ద్వారా తీసుకుని.. ఆపై కెప్టెన్ రోహిత్ శర్మ స్థానంలో అతడిని నియమించింది. దాంతో పాండ్యాను కెప్టెన్‌గా నియమించడం కోసం రోహిత్‌ను తప్పించడం సరికాదని సోషల్ మీడియాలో ఫాన్స్ మండిపడుతున్నారు. ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో ముంబై ఇండియన్స్‌ను అన్‌ఫాలో అయ్యే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఈ క్రమంలో హార్దిక్ కెప్టెన్సీపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. హార్దిక్ పాండ్యా పరిపూర్ణమైన కెప్టెన్ కాదు అని పేర్కొన్నాడు. ఆకాశ్‌వాణిలో ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ 'నాకు తెలిసి ముంబై జట్టుకు కెప్టెన్సీ ఇస్తామనే హామీతోనే హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్ టీంను వీడాడు. ఈ విషయం తప్పకుండా రోహిత్ శర్మకు తెలిసే ఉంటుంది. భవిష్యత్తు ప్రణాళికల గురించి రోహిత్‌తో ముంబై యాజమాన్యం చర్చించి ఉంటుంది. గుజరాత్ కెప్టెన్‌గా హార్దిక్ సక్సెస్ కావడంలో ఆశిష్ నెహ్రా కీలక పాత్ర పోషించాడు. మైదానంలో వారి మధ్య సమన్వయం మనం చాలాసార్లు చూశాం. ఇప్పుడు ముంబై చేయాల్సింది కూడా ఇదే. హార్దిక్‌కు సహకరించాల్సిన బాధ్యత ముంబైపై ఉంది. అప్పుడే మైదానంలో అనుకున్న ఫలితాలు వస్తాయి. ఎందుకంటే హార్దిక్ ఇంకా పరిపూర్ణమైన కెప్టెన్‌గా మారలేదనేది నా అభిప్రాయం' అని అన్నాడు. 'రోహిత్ శర్మ దిగ్గజ క్రికెటర్ మాత్రమే కాదు గొప్ప కెప్టెన్. ఐపీఎల్‌లో 10 ఏళ్లు జట్టును నడిపించి ఐదు టైటిళ్లను అందించాడు. ముంబై జట్టు కోసం చాలా శ్రమించాడు. అయితే ఏదో ఒక దశలో భవిష్యత్తు గురించి ఆలోచించాల్సి ఉంటుంది.

# కంకర క్వారీని నిలిపి వేయాలి

### మంథని దేవునిపల్లి గ్రామస్థుల ఆవేదన





**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి**

పాల్వంచ మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మాచారెడ్డి మండలంలో టిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాలు మితిమీరి పోయాయన్నారు. ముఖ్యంగా మంథని దేవునిపల్లి గ్రామస్తులు అందరు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఇప్పటికైనా మా ప్రాణాలు కాపాడండి. భూములు కాపాడండి. అంటూ మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు నుండి మాకు రక్షణ కల్పించండని కోరారు. మంథని దేవుని పల్లి గ్రామంలో కంకర క్వారీ పెట్టి మా జీవితాలను రోడ్డుపాలు చేస్తున్నారని, మా జీవితాలు బుగ్గి పాలు చేస్తున్నారని, మా పరిస్థితి చూడాలని వారు కోరారు. మంథని దేవునిపల్లి గ్రామస్తుల కోరిక మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు పర్యటించారు. గ్రామంలో ఉన్న పరిస్థితులు చూసి చలించేలా ఉన్నాయన్నారు. మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు (సురేష్) ఆగడాలు అక్రమ మైనింగ్ చేసి, చుట్టుపక్కల ఉన్న వారి భూములను బలవంతంగా వారిని అమ్మేల బెదిరించి, భూమి ఇస్తారా లేకుంటే చస్తారా, అని పేదల భూములను లాక్కొన్నారని వాపోయారు. మంథని దేవునిపల్లి లో కంకర క్వారీని పెట్టి చుట్టుపక్కల రెండు మూడు గ్రామాలను అన్య క్రాంతం చేస్తున్నాడన్నారు. నామమాత్రపు అనుమతులు తీసుకొని అర్ధ రాత్రులు బ్లాస్టింగ్ లతో ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న బోరు బావులన్నీ కూలి వ్యవసాయానికి నీరు అందకుండా చేసి మా అప్పులు తీర్చకుండా ఆత్మహత్య చేసుకునే సమయం వచ్చిందన్నారు. కంకర క్వారీ వల్ల వచ్చే దుమ్ము ద్వారా ఎందరో అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాలతో,



వారి జీవితాలతో ఆడుకుం టున్నాడని అని వాపోయారు. మంథని దేవునిపల్లి గ్రామంలో ప్రతి ఇల్లు బీటలు వారి ఎప్పుడు కూలిపోతాయని, భయంతో ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బతుకుతున్నామని గ్రామస్తులు అన్నారు. ఆ క్వారీ ద్వారా చుట్టుపక్కల వందల ఎకరాలభూమి పంటలకు పనికి రాకుండా పోయిందన్నారు. అతనికి ఎదురుగా నిలబడి ఎవరు మాట్లాడిన అంతే సంగతులు తన కంకర టిప్పర్లతో గుద్ది చంపుతాడు. లేకపోతే తన అనుచరులతో దాడి చేయించి వాళ్ళ నోరు మూయిస్తాడు. ఆయనపై, ఆయన క్వారీపై ఎవరైనా వార్త రాయడానికి కూడా విలేకరులు జంకుతున్నారు. గతంలో ఒక విలేకరిని వార్త రాస్తే కిడ్నాప్ చేసి బెదిరించడం జరిగింది. నానా చిత్ర హింసలు పెట్టి పోలీసుల ద్వారా కూడా బెదిరించి తర్వాత వదిలేయడం జరిగింది. ఎన్నికల ముందు పూల రాజు అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను అతని ఇంటి నుండి కరెంట్ కట్ చేసి తన వాహనంలో తీసుకెళ్లి చితకబాదితే షబ్బీర్ అలీ జిల్లా ఎస్పీతో మాట్లాడి రక్షించారు. పోలీసులు అతనిని బతిమిలాడి పూలరాజు ను విడిపించారు. కానీ అతనిపై కేసు మాత్రం చేయలేదు. అలాగే పాల్వంచ మర్రి వద్ద ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో వెంచర్లు చేసి అమాయకులకు అమ్మి వారిని ఇబ్బందులకు గురి చేశారు. అతని ఆగడాలపై రేపటినుండి మంథని దేవునిపల్లి గ్రామస్తులు ధర్నా చేపడతామని, ఈ సమస్యను షబ్బీర్ అలీ ద్వారా ముఖ్యమంత్రి వరకు కూడా తీసుకెళ్లి వీరికి న్యాయం చేస్తామన్నారు. ఇదివరకే మైనింగ్ డిపార్ట్మెంట్ లో అదేవిధంగా కలెక్టర్ కు, పోలీసు యంత్రాంగానికి ఫిర్యాదు చేయడం జరిగింది. నేడు కూడా పిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్, రవి గౌడ్, మజార్, షరీఫ్, సమర సింహారెడ్డి, భూపతి రెడ్డి, భూమయ్య, మంతరాజు, దేవునిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిస్టర్ బచ్చన్‌గా రవితేజ

మ్యాజికల్ కాంబో- మాస్ మహారాజా రవితేజ, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చిందో.. లేదో, వరసగా అప్‌డేట్స్ వస్తూనే ఉన్నాయి. శనివారం హీరోయిన్‌ని పేరు, ఫస్ట్ లుక్ రివీల్ చేసిన మేకర్స్.. ఆదివారం సినిమాని పూజా కార్యక్రమాలతో ప్రారంభించేశారు. అంతేకాదు, ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ని కూడా మేకర్స్ వదిలారు. మాస్ మహారాజా రవితేజ బిగ్ బి అమితాబ్ బచ్చన్‌కి వీరాభిమాని, హిందీలో అనర్గళంగా మాట్లాడగలరనే విషయం తెలిసిందే. తన కొన్ని సినిమాలలో బిగ్ బిని అనుకరిస్తూ అలరించారు కూడా. ఇప్పుడు హరీష్ శంకర్‌తో రవితేజ చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్‌కు 'మిస్టర్ బచ్చన్' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్‌లో రవితేజ.. అమితాబ్ బచ్చన్ ఐకానిక్ పోజ్‌ను అనుకరిస్తున్నట్లుగా ప్రజెంట్ చేస్తోంది. ఈ లుక్‌లో రవితేజ పాత స్కూటర్‌పై షేడ్స్‌తో స్టైల్‌గా కూర్చుని కనిపిస్తున్నారు. అతని వెనుక నటరాజ్ థియేటర్, అమితాబ్ బచ్చన్ ఇమేజ్ చూడవచ్చు. అతను సినిమా లవరా సినిమాలో అమితాబ్ బచ్చన్‌కి వీరాభిమానా? 'బిగ్ బి-నామ్ తో సునా హోగా' అనే పాపులర్ డైలాగ్ ఈ సినిమా ట్యాగ్‌లైన్. టైటిల్ పోస్టర్ మాస్, అభిమానులు, అన్ని వర్గాల ప్రేక్షకులను ఖచ్చితంగా మెప్పిస్తుంది. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఆదివారం పలువురు అతిథుల



సమక్షంలో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా ప్రారంభించారు. హీరో రవితేజ, నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, వివేక్ కూచిభొట్ల, రఘు రామకృష్ణ స్క్రిప్ట్‌ను దర్శకుడు హరీష్ శంకర్‌కి అందజేశారు. రవితేజపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు కుమార్ మంగత్ పాఠక్ క్లాప్ కొట్టగా, కె రఘు రామకృష్ణం రాజు, టిజి భరత్ కలిసి కెమెరా స్విచాన్ చేశారు. ముహూర్తం షాట్‌కు వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. ముహూర్తం షాట్ కోసం 'మిస్టర్ బచ్చన్... నామ్‌తో సునా హోగా!' డైలాగ్‌ని చెప్పారు రవితేజ. కాగా.. మిక్కీ జె మేయర్ సంగీతం అందించనున్న ఈ చిత్రానికి అయనంక బోస్ సినిమాటోగ్రఫీ, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనింగ్, ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

## స్మోక్ బాంబ్ ఘటనపై దర్యాప్తు ముమ్మరం

### వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు

**న్యూఢిల్లీ,డిసెంబర్18 :** పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో డిసెంబర్ 13న పలువురు వ్యక్తులు లోక్‌సభ గ్యాలరీలో అక్రమంగా ప్రవేశించి స్మోక్ గన్స్ విసిరిన ఘటనపై లోతైన దర్యాప్తు జరుగుతోంది. దీనివెనక కుట్రదారులను ఛేదించే క్రమంలో దర్యప్తు ముమ్మరం చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఢిల్లీ ప్రత్యేక విభాగ బృందాలు రాజస్థాన్, హరియాణా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నారు.నిందితుల్లో ఒకరైన సాగర్ శర్మను దక్షిణ రేంజ్‌లోని స్పెషల్ సెల్ బృందం విచారిస్తోంది. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనలో ప్రధాన సూత్రధారి అయిన లలిత్ ఝాను సౌత్ వెస్ట్రన్ రేంజ్‌లోని జనక్‌పురి స్పెషల్ సెల్ టీమ్‌కు అప్పగించారు. ఇటీవల, ఈ బృందం రాజస్థాన్‌లోని నాగౌర్లో ధ్వంసమైన మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుంది. పోలీసులు 50 బృందాలుగా విడిపోయి వారి డిజిటల్, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత నేపథ్యం తదితర విషయాలను ఆరా తీస్తోంది. నిందితులను వెంట తీసుకెళ్లి దర్యాప్తు కొనసాగి స్తోంది. మరో నిందితురాలైన నీలం దేవిని ఢిల్లీలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీలోని స్పెషల్ సెల్ టీమ్ దర్యాప్తు చేస్తోంది. దీనిని స్పెషల్ సెల్ కౌంటర్ ఇంటెలిజెన్స్ యూనిట్ అని కూడా పిలుస్తారు. నిందితులందరినీ శనివారం స్పెషల్ సెల్‌లోని వివిధ విభాగాలకు అప్పగించారు. ఉన్నత వర్గాల సమాచారం ప్రకారం.. వారిని తదుపరి విచారణ కోసం ఔఈఅ స్పెషల్ సెల్ బృందానికి అప్పగిస్తారు. దాడివెనక ఎవరున్నారన్న దానిపై నిగ్గు తేలాల్సి ఉందని ప్రధాని మోడీ కూడా ప్రకటన చేశారు. స్పీకర్ ఓం బిర్లా కూడా దర్యాప్తునకు ఆదేశించడంతో బృందాలు రంగంలోకి దిగాయి.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

### కార్గో ట్రక్కును కారు ఢీకొనడంతో నలుగురు దుర్మరణం

**ముంబై,డిసెంబర్18:** మహారాష్ట్ర అహ్మ దనగర్‌లోని నాసిక్-పూణెళి హైవేపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న కార్గో ట్రక్కు కారును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కారులోని నలుగురు మృతి చెందారు. మృతుల్లో పసిబిడ్డ కూడా ఉండడం బాధాకరం. మృతులను ఓజస్వి ధంకర్ (2), ఆశా సునీల్ ధంకర్ (42), సునీల్ ధంకర్ (65), అభయ్ సురేష్ విశాల్ (48)గా గుర్తించారు. ఈ ప్రమాదం ఒకరు గాయాలతో బయటపడ్డారు. గాయాలైన వ్యక్తిని అస్మిత అభయ్ విశాల్‌గా గుర్తించారు. అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వేగంగా వస్తున్న కార్గో ట్రక్ కారును ఢీకొట్టి బోల్తాపడిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు కావడంతో అకోలే తాలూకాకు చెందిన నలుగురు ప్రయాణికులు మరణించగా.. ఒకరికి గాయాలయ్యాయని చెప్పారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ట్రక్కులో ఇనుప పైపులు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం తర్వాత ట్రక్కులోని ఇనుప పైపులన్నీ రోడ్డుపై చెల్లా చెదురుగా పడిపోయాయి. దీంతో హైవేపై ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## తెల్ల రేషన్ కార్డుల గుట్టు తేలేనా?

**హైదరాబాద్,డిసెంబర్18 :** బీఆర్ఎస్ పాలనలో పౌరసరఫరాల విభాగాన్ని అల్లకల్లోలం చేశారని, ఆ శాఖ వద్ద 90లక్షల టన్నుల ధాన్యానికి లెక్కల్లేవని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నిజానికి ఇదంతా ఎక్కడికి పోయిందన్న చర్చ సాగుతోంది. దీనిని మిల్లర్లు అమ్ము కున్నారా అన్న నిజం తేలాల్సి ఉంది. ఈ ధాన్యం ఉం దా.. లేదా..మిల్లర్లు అమ్ముకున్నరా.. ఉంటే ఎక్కడుంది అనే గందరగోళం నెలకొంది. దీనిపై సమగ్ర పరిశీలన ప్రారంభించామని మంత్రి ప్రకటించారు. పదేండ్లలో ఈ శాఖ రూ. 56 వేల కోట్ల అప్పుల్లో ఉందని బాధ్యత చేపట్టిన మంత్రి ఉత్తమ్ తొలిరోజే ప్రకటించారు. ప్రస్తుతం రేషన్ కార్డుపై ఒక్కో వ్యక్తికి 6కిలోల బియ్యం ఇస్తుండగా.. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 5 కిలోలని, మిగతా కిలోబియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఇకపోతే రేషన్ బియ్యం చాలాచోట్ల లబ్ధిదారులకు చేరడం లేదన్నది వాస్తవం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
19-12-2023
8

# తెలంగాణ నుంచి పోటీకి సోనియాకు ఆహ్వానం

- తీర్మానించిన కాంగ్రెస్ పిఎసి సమావేశం
- 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీల నియామకం
- వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ
- ఆరుగ్యారెంటీల అమలుకు గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక



**హైదరాబాద్,డిసెంబర్18 :** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఈసారి తెలంగాణ నుంచి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాలని తెలంగాణ పీఏసీ తీర్మానించింది. గాంధీ భవన్ లో సోమవారం కాంగ్రెస్ పొలిటికల్ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఏసీ ఛైర్మన్ మాణిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ షబ్బీర్ అలీ, వీహెచ్ తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ముందుగా అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు పీఏసీ కృతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలిసారి జరిగిన పీఏసీ సమావేశంలో 5 అంశాలే ఎజెండాగా చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల వ్యూహం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను పీఏసీ కన్వీనర్ షబ్బీర్ అలీ మీడియాకు వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతీ పార్లమెంట్ సెగ్మెంట్ కు ఒక్కో మంత్రికి ఇంఛార్జీ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంఛార్జులను కాంగ్రెస్ పార్టీ నియమించింది. వచ్చే ఏడాది మార్చిలో పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా మంత్రులు, సీనియర్ నేతలను ఇంఛార్జులుగా నియమిస్తూ మార్పులు చేసినట్లు కాంగ్రెస్ హైకమాండ్ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా సీతక్క, పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జిగా శ్రీధర్‌బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంఛార్జిగా పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా జీవన్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా పి.సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నియమించింది.మెదక్ పార్లమెంట్ ఇంఛార్జిగా దామోదర్ రాజనర్సింహ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జిగా తుమ్మల నాగేశ్వరరావు, సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాల ఇంఛార్జిగా భట్టి విక్రమార్క, చేవెళ్ల, మహబూబ్‌నగర్ స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జిగా జూపల్లి కృష్ణారావు, నల్గొండ పార్లమెంట్ ఇంఛార్జిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జిగా కొండా సురేఖ, మహబూబాబాద్, ఖమ్మం స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది. జనవరిలో పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపింది. ఇకపోతే ముందుగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్‌లుగా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు చెపుతూ తీర్మానం చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నది. ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 28వ తేదీ నుంచి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రకటించింది. పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, రూ. 500లకే గ్యాస్, ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొంది. ఇందుకోసం గ్రామాల్లోనే గ్రామసభలు నిర్వహించి ఈ సభల ద్వారానే దరఖాస్తులు తీసుకోవడంతో పాటు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున, అటు ప్రభుత్వం తరుపున ప్రతినిధులను నియమించి గ్రామ సభలను నిర్వహించనున్నారు. సభ ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. అందరి ఆమోదం తెలిపిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు. అయితే దీని పర్యవేక్షణకు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించనున్నారు. పథకాల అమలులో తమ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం ఉంటుందని, ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గతంలోనే చెప్పినట్లు తెలిపారు. ఇక కొత్త హౌసింగ్ శాఖ ఏర్పాటు చేస్తున్నట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. అయితే ఇది పార్టీ నిర్ణయం. ఇక ప్రభుత్వం నుంచి కూడా దరఖాస్తుల స్వీకరణ, అమలుపై స్పష్టమైన ప్రకటన రావాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలోనే పథకాలు ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తారని షబ్బీర్ అలీ తెలిపారు. పథకాల అమలుకు సంబంధించిన విధి విధానాల రూపకల్పనపైనా సీఎం స్పష్టతనిస్తారని తెలిపారు.

## మిడ్‌మానేరు బాధితులకు పరిహారం చెల్లించాలి

### సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్,డిసెంబర్18 :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం నాడు బహిరంగ లేఖ రాశారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయం. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను బండి సంజయ్ లేఖలో ప్రస్తావించారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లించాలి. నీలోజిపల్లి నుంచి నందిగామ, ఆగ్రహారం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను, స్కిల్ డెవలెప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చేయండి. అర్హత లేకున్నా మిడ్ మానేరు ముంపు ప్యాకేజీ పరిహారం తీసుకున్న రాజ్యసభ సభ్యులు సంతోష్ రావుతో పాటు మాజీ సీఎం కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలి. తక్షణమే సంబంధిత శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలి. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా అకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలని బండి సంజయ్ సూచించారు.

## పూలతో ప్రేమగా...శాలువాలు... బొకేలతో శీనన్నకు శుభాకాంక్షలు

### ఉమ్మడి జిల్లా నుంచి తరలొచ్చిన ప్రజానీకం



**ఖమ్మం,డిసెంబర్18 :** ఖమ్మం నగరంలోని ఆయన గుమ్మంలో తొలిసారిగా అడుగుపెట్టిన మంత్రి పొంగులేటికి ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఘనస్వాగతం పలికింది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాకు విచ్చేసిన శీనన్నకు శాలువాలు, బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. పూల మొక్కలను ప్రేమతో అందించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఉన్నతస్థాయి వర్గానికి చెందిన వారు మొదలు సామాన్య ప్రజానీకం వరకు ప్రతి ఒక్కరూ శీనన్నను కలిశారు. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారు చేసిన చిరు సత్కారాలను స్వీకరించారు. ఉమ్మడి జిల్లా ప్రజల ఆదరాభిమానాలే తనకు ఉన్నత పదవి వరించేలా చేసిందని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ఉదయం 06.30గంటల నుంచి మొదలైన తాకిడి మధ్యాహ్నం మూడు గంటల వరకు కూడా కొనసాగింది. శీనన్నను కలిసేందుకు వచ్చిన వాహనాలు క్యాంపు కార్యాలయం బయట బారులు తీరాయి.

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

(మొదటిపేజీ తరువాయి)

25 నుంచి 28 మధ్యే ఉంది. రాష్ట్రంలో చాలా చోట్ల సాధారణం కంటే 2 డిగ్రీల మేర తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వెల్లడించింది. పలు చోట్ల అత్యల్పంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 13.1 డిగ్రీలు, మెదక్‌లో 14.3, రంగారెడ్డిలో 15.7, హైదరాబాద్‌లో 16.2, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో 17 చొప్పున, నల్లగొండలో 17.4, నిజామాబాద్ 18.1, మహబూబ్‌నగర్ 20.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గాలిలో 50 శాతం తేమ నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్టు పేర్కొన్నది బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, సముద్రం నుంచి తమిళనాడుతోపాటు పరిసర ప్రాంతాలపైకి తూర్పు గాలులు వీస్తున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. గాలుల ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమల్లో భారీ వర్షాలు కురవనున్నట్టు అమరావతి వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని, మరో 24 గంటల్లో నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, శ్రీసత్యసాయి, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని పేర్కొన్నారు.

## మారనున్న కెసిఆర్ కిట్ పేరు

**హైదరాబాద్,డిసెంబర్18 :** మాజీ సీఎం కేసీఆర్ పేరిట ఉన్న స్కీమ్‌ల పేర్లను మార్చేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న ది. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషనల్ కిట్ పేరిట రెండు స్కీమ్‌లు ఉన్నాయి. ప్రభుత్వ దవాఖాన్లలో డెలివరీ చేయిం చుకున్న మహిళలకు కేసీఆర్ కిట్ ఇస్తున్నారు. ఇదే స్కీమ్ కింద ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లాడైతే రూ.12 వేలను దశలవారీగా తల్లి అకౌంట్‌లో వేస్తారు. రెండేండ్లుగా కిట్‌లు మాత్రమే ఇస్తున్నారు. డబ్బులు ఇవ్వడం ఆపేశారు. కేసీఆర్ న్యూట్రిష నల్ కిట్ స్కీమ్‌ను ఈ ఏడాదే ప్రారంభించారు. ఈ స్కీమ్ కింద గర్భిణులకు పోషకాహార పదా ర్థాలను అందజే స్తున్నారు. ఈ రెండు స్కీమ్‌లను ఇలాగే కొనసా గిం చే యోచనలో ఉన్న కాంగ్రెస్ సర్కార్, వాటి పేర్లను మాత్రం మార్చే ఆలోచన చేస్తున్నది. ఇప్పటికే ఈ అంశంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులతో చర్చిం చినట్టుసమాచారం.కొత్తగా ఏం పేర్లు పెట్టాలనే అంశంపై స్పష్టత రాలేదని వారు తెలిపారు.

## మద్యం మత్తులో కారు డ్రైవింగ్

### ప్రమాదంలో పాదచారి దుర్మరణం

**హైదరాబాద్,డిసెంబర్18 :** చైతన్యపురిలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో యువ కుల కారు నడపడంతో జరిగిన ప్రమా దంలో ఒక పాదాచారుడు మృతి చెందాడు. అలాగే కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. యువకు లంతా కలిసి ఓ బర్త్‌డే పార్టీకి వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమా దం జరిగింది. నలుగురిని గాంధీ ఆసుపత్రికి.. మిగిలినవారిని ఓమ్ని హాస్పిటల్‌కు తరలిం చారు. ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైం ది. సమాచారం అందుకున్న పోలీసులు సం ఘటనా ప్రదేశానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని సమీక్షించారు.కారుచౌటుప్పల్ ఎమ్మార్వో హరి కృష్ణకు చెందినదిగా గుర్తించారు. ఆ కారును ఎమ్మార్వో కుమారుడు సాయి కార్తీక్ నడిపినట్టు తెలుసుకున్నారు.ఈఘటనపై చైతన్యపురి పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో జూడాల సమ్మె పిలుపు

(మొదటిపేజీ తరువాయి)



డీఎంఈ రమేశ్ రెడ్డి ప్రకటించారు.'అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే పీజీ వైద్య విద్యార్థులకిచ్చే స్టైఫండ్ తక్కువగా ఉంది. 3, 4 నెలలకోసారి స్టైఫండ్ విడుదల చేస్తే అప్పుల భారాన్ని మోయలేకపోతున్నాం. పీజీ చేస్తున్న వారిలో అత్యధికులకు పెళ్లిళ్లయ్యాయి. ఇళ్లు, వాహన రుణ వాయిదాలు కట్టలేని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం నెలనెలా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జూడాల అధ్యక్షుడు కౌశిక్ కుమార్ తెలిపారు. కాగా, జూడాల సమ్మె నేపథ్యంలో వైద్య సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గాంధీ ఆస్పత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. అయితే, ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్ లోనూ జూనియర్ వైద్యులపై జరిగిన దాడికి నిరసనగా జూడాలు ఆందోళన చేపట్టారు. విధులు బహిష్కరించి, దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న వైద్య విద్యార్థులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. రిమ్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కుమార్ కొందరి బయటి వ్యక్తులను తీసుకొచ్చి మెడికోలపై దాడికి పాల్పడగా పలువురికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో జూడాలు ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలిపారు. దీంతో ఉద్రిక్తత నెలకొనగా, కలెక్టర్ ఓ కమిటీ ఏర్పాటు చేశారు. రిమ్స్ యాజమాన్యం దాడికి పాల్పడిన ప్రొఫెసర్ ను టర్మినేట్ చేయగా, పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం కమిటీతో చర్చలు సఫలం కాగా ఈ నెల 16న జూడాలు సమ్మె విరమించారు.

## భారీ ఉగ్రకుట్ర భగ్నం చేసిన ఎన్ఐఎ

(మొదటిపేజీ తరువాయి)




పట్టుబడిన వారంతా పేలుళ్లకు కుట్ర పన్నినట్లు, దాడుల ప్రణాళికతో కూడిన పత్రాలూ లభ్యమైనట్లు తెలిపింది. కర్ణాటక, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీ పోలీసుల సహకారంతో ఔఎం ఈ సోదాలు జరిపింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థకు చెందిన 8 మంది ఏజెంట్లను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నారు. బళ్లారి మాడ్యూల్‌పై కొన్ని రోజుల క్రితం జాతీయ దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి రాష్ట్ర పోలీసులు, ఇతర కేంద్ర సంస్థలతో కలిసి నిందితుల కోసం వేట కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. బళ్లారి మాడ్యూల్ లీడర్ మినాజ్ అలియాస్ మహ్మద్ సులేమాన్‌నూ అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు ఒకరితో ఒకరు సంప్రదింపులు జరపడానికి ఇన్‌స్టాంట్ మెసేజింగ్ యాప్‌లను ఉపయోగించారని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. పేలుడు పదార్థాలను ఉపయోగించి ఐఈడీలు, ఇతర పేలుడు పరికరాలను రూపొందించ డానికి ఎలాన్ చేశారు. కళాశాల విద్యార్థులను ఉగ్ర కార్యకలాపాల దిశగా ఆకర్షించేందుకు కూడా ప్రయత్నాలు చేసినట్లు తేలింది. మినాజ్ నేతృత్వంలో వీరంతా పని చేస్తున్నారు. నిందితుల వద్ద నుంచి ఎన్ఐఏ అధికారులు పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలకు ఉపయోగించే ముడి సరకులైన సల్ఫర్, పొటాషియం నైట్రేట్, బొగ్గు, గన్‌పౌడర్, చక్కెర, ఇథనాల్, పదునైన ఆయుధాలు ఉన్నాయి. నగదు, నేరారోపణ పత్రాలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర డిజిటల్ పరికరాలను కూడా నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. బాంబు పేలుళ్లకు పాల్పడేందుకు ఐఈడీల తయారీకి ఈ సామగ్రిని ఉగ్ర ముఠా సభ్యులు ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వీరంతా ఉగ్ర సంస్థలతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు ఎన్ఐఏ దర్యాప్తుల తేలింది. ఉగ్ర కార్యకలాపాల కోసం కళాశాల విద్యార్థులను నియమించుకోవడంపై వీరు దృష్టి పెట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఇందుకోసం ముజాహిదీన్?కు చెందిన పత్రాలను పంపిణీ చేస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీ పోలీసుల సహకారంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. డిసెంబర్ 14న ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు వివరించారు. అప్పటి నుంచి రాష్ట్ర పోలీసులు, కేంద్ర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటున్నా. తాజా దాడులతో 8 మందిని అరెస్ట్ చేసి..ఉగ్రకుట్రను భగ్నం చేసింది.

## ఓకే కుటుంబంలో ఆరుగురి దారుణహత్య

(మొదటిపేజీ తరువాయి)



పక్కన ఎవరికి అనుమానం రాకుండా ప్రసాద్ మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు. ప్రసాద్ ను పోలీసులు తీసుకెళ్లారని చెప్పి నమ్మించి అతడి భార్యను తీసుకెళ్లి బాసర వద్ద గోదావరిలో పడేశాడు ప్రశాంత్. ప్రసాద్, రమణి దంపతులకు సంతానం ఇద్దరు కవల పిల్లలు. చిన్నారులు ఇద్దర్ని ఏవో మాయమాటలు చెప్పి బయటకు తీసుకెళ్లి.. కవల పిల్లల్ని హత్యచేసి పోచంపాడ్ సోన్ బ్రిడ్జి వద్ద కాలువలో పడేశాడు నిందితుడు ప్రశాంత్. మీ అన్నా వదినల్ని పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పి నమ్మించి ప్రసాద్ ఇద్దరు చెల్లెళ్లను వేర్వేరుగా తీసుకెళ్లి ప్లాన్ ప్రకారం హత్య చేశాడు. అయితే మొదటి 3 హత్యలు ప్రధాన నిందితుడు ప్రశాంత్ ఒక్కడే చేశాడని, తరువాత ముగ్గుర్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి హత్య చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కానీ గత కొన్ని రోజులుగా నిజామాబాద్ జిల్లాలో వరుస మృతదేహాలు బయటపడటంతో పోలీసులకు సైతం ఏం జరుగుతుంతో అర్థం కాలేదు. అంతలోనే మొత్తం ఆరు హత్యలు జరిగాయి. నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. స్నేహితుడి కుటుంబంతో ఏ గొడవలు లేకున్నా, ఆస్తి కోసం ఆ కుటుంబం మొత్తాన్ని అంతం చేసినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు సేకరించాక పోలీసులు త్వరలోనే మీడియాకు వివరాలు వెల్లడిస్తామన్నారు.

## తిరుపతిలో గవర్నర్‌కు ఘన స్వాగతం

**తిరుపతి,డిసెంబర్18 :** రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి సోమవారం ఉదయం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహానికి బయల్దేరి వెల్లారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066